www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 314 ISSUE : 314 | శుక్రవారం, 10 ఏప్రిల్, 2026 FRIDAY, APRIL 10, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00

## జననేత జీవన్‌రెడ్డి..



2లో..



## ఆలయాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాల్సిందే..

- కొన్ని వర్గాలనే అనుమతిస్తే హిందూమతానికి నష్టం
- సమాజంలో చీలికలు వస్తాయి
- సుప్రీంకోర్టు స్పష్టీకరణ
- 1957 నాటి కేసులో తీర్పును ప్రస్తావించిన జస్టిస్ నాగరత్న


న్యూఢిల్లీ: ఆలయాలు, మఠాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాలని, కొన్ని వర్గాలకే అనుమతి ఇచ్చి మరికొన్ని వర్గాలను నిరాకరించ టం వల్ల హిందూమతంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, సమాజంలో చీలికలు వస్తాయని సుప్రీంకోర్టు పేర్కొంది. శబరిమలతోపాటు దేశంలోని కొన్ని ఆలయాల్లో మహిళలకు ప్రవేశంపై ఉన్న ఆంక్షలకు సంబంధించి దాఖలైన పిటిషన్ల మీద 9మంది సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణను గురువారం కొనసాగించింది. అయ్యప్ప సేవా సమాజం, నాయర్ సేవా సమాజం, క్షేత్ర సంరక్షణ సమితి తరఫున సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ వాదనలు వినిపిస్తూ.. కొన్నివర్గాల కోసం ఉన్న ఆలయాలు ఆ వర్గాలకే అనుమతి ఇస్తాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ధర్మాసనంలో ఒకరైన జస్టిస్ నాగరత్న స్పందిస్తూ.. 'ఏ ఆలయంలోనైనా, మఠంలోనైనా ఏదో ఒక వర్గానికే అనుమతి ఉందని, ఇతరులకు లేదని, ఇది ఆ ఆల యం, మఠం సంప్రదాయంలో భాగమ ని ఎవరైనా చెబితే అది హిందూ మతానికి మంచిది కాదు. అనుమతి ఉన్న ఆ ప్రత్యేక వర్గానికి కూడా ఇది నష్టదాయకంగా పరిణమిస్తుంది' అని తెలిపారు. 1957లో 'వెంకటరమణ దేవరు, మైసూరు రాష్ట్రం' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును జస్టిస్ నాగరత్న ప్రస్తావించారు. కర్ణాటకలోని వెంకటరమణ దేవరు ఆలయంలోకి గౌడ సారస్వత బ్రాహ్మణులకు తప్ప ఇతరులెవరికీ అనుమతి ఉండేది మిగతా 2లో..

## రిటైర్డ్ ఉద్యోగుల జీవితాలతో ఆటలొద్దు

- ఉద్యోగ విరమణ చేసిన వాళ్లు అడుగుతోంది.. వారి సొమ్మే
- ఒక్కో రిటైర్డ్ ఉద్యోగికి చేసిన చెల్లింపులపై నివేదిక ఇవ్వండి
- రాష్ట్ర ఆర్థిక శాఖకు హైకోర్టు ఆదేశాలు
- 737 పిటిషన్లలోని 4,000 మందికి చెల్లింపులు చేశామన్న ప్రభుత్వం
- జూన్ 10లోగా మిగిలిన వారికి 'బెనిఫిట్స్' ఇచ్చేయాలన్న న్యాయస్థానం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 9:

విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని రాష్ట్ర ఆర్థిక శాఖను హైకోర్టు హెచ్చరించింది. విశ్రాంత ఉద్యోగులు చాలా సున్నితంగా ఉంటారని, వాళ్లు ప్రభుత్వ సొమ్ము అడగడం లేదని, వారికి సంబంధించిన రిటైర్‌మెంట్ ప్రయోజనాల బకాయిలనే అడుగుతున్నారని వ్యాఖ్యానించింది. సర్వీసులో ఉన్న ఉద్యోగుల వేతనాలు నిలిపేసినా ఒకటి రెండుసార్లు ప్రభుత్వానికి అవకాశమిస్తాం కానీ.. రిటైర్డ్ ఉద్యోగుల విషయంలో సహించేది లేదని స్పష్టం చేసింది. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ మిగతా 2లో..



## తక్షణ మరమ్మతులు

- ఎన్డీఎస్ఏ సూచనల మేరకు 3 బ్యారేజీలకు పనులు
- నిధులకు ఇబ్బంది లేదు..
- మేడిగడ్డ వద్ద బేస్ క్యాంపు ఏర్పాటు..
- నిత్యం పర్యవేక్షణ
- నేనే వచ్చి పరిశీలిస్తా..
- అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి
- కాళేశ్వరం ప్రాజెక్టుపై సమీక్ష





హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 9:

కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలకు మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు పనులను చేపట్టి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో గురువారం మంత్రి ఉత్తమ్‌తో కలిసి కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. మరమ్మతుల కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొందించి నిరంతరం పర్యవే క్షించాలని ఆదేశించారు. ఇందుకు సంబంధిం చిన నిర్మాణ సంస్థలను అప్రమత్తం చేయాలన్నా రు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్ఎస్) ఆధ్వర్యంలో జరుగుతున్న పరీక్షలు, నమూనాల సేకరణను వర్షాకాలం ప్రా రంభానికి ముందే పూర్తి చేయాలని స్పష్టం చేశా రు. నీటిపారుదల శాఖ, సీడబ్ల్యూపీఆర్ఎస్, బ్యా రేజీల నిర్మాణ సంస్థలు, డిజైన్ కన్సల్టేషన్ సంస్థ లతో బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పనిలో సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) సభ్యులు ఉండేలా చూడాలని నిర్దేశించారు. మేడిగడ్డలో కుంగిపోయిన పిల్లర్లే కాకుండా మొత్తం 1.6 కిలోమీటర్ల బ్యారేజీని అధ్యయనం చేయాల్సి ఉంటుందని ఇంజనీర్లు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. మేడిగడ్డ దగ్గర 500 బోరు బావులు తవ్వాల్సి ఉం దని పేర్కొనగా.. ప్రత్యేక కార్యాచరణతో ముం దుకు సాగాలని సీఎం ఆదేశించారు. ఇందుకు కావాల్సిన యంత్రాలను సమకూర్చుకుని, వీలై నంత త్వరగా పనులు పూర్తి చేయాలని నిర్దేశిం చారు. మరమ్మతులకు సంబంధించిన డిజైన్లు సిద్ధం చేయాలని, డిసెంబరు దాకా చేయాల్సిన పనులపై షెడ్యూల్ సిద్ధం చేయాలన్నారు. పనుల్లో జాప్యం జరగడానికి వీలు లేదని, నిధుల విషయంలో ఇబ్బంది ఉండబోదని స్పష్టం చేశా రు. మేడిగడ్డ వద్ద బేస్ క్యాంపు ఏర్పాటు చేయా లని సూచించారు. పనులు ప్రారంభమయ్యాక తాను స్వయంగా వచ్చి పరిశీలిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. సమావేశం లో సీఎస్ రామకృష్ణారావు, నీటిపారు దశాఖ కార్యదర్శి శ్రీధర్ , సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు లోని మూడు బ్యారేజీలకు మరమ్మ త్తులు చేసి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశిం చారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు వీలైనంత త్వరగా ఈ పనులను వేగవంతం చేయాలని చెప్పారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి గారు సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు మరమ్మత్తుల కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొందించి నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. మరమ్మత్తులకు సంబంధించిన ఏజెన్సీలన్నింటిని అప్రమత్తం చేసి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పరీక్షలు, నమూనాల సేకరణను వర్షాకాలం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నీటిపారుదల శాఖ, సీడబ్ల్యూపీఆర్ఎస్, బ్యారేజీల నిర్మాణ సంస్థలు, డిజైన్ కన్సల్టేషన్స్‌తో టీమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పనిలో సెంట్రల్ వాటర్ కమిషన్ సభ్యులు ఉండేలా చూడాలన్నారు. మేడిగడ్డలో కుంగిపోయిన పిల్లరే కాకుండా మొత్తం 1.6 కిలోమీటర్ల బ్యారేజిని అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని సమావేశంలో అధికారులు వివరించారు. మేడిగడ్డ దగ్గర 500 బోరు బావులు తవ్వడానికి సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు. అందుకు కావాల్సిన యంత్రాలను సమకూర్చుకుని వీలైనంత త్వరగా పని పూర్తి చేయాలని ఆదేశించారు. మరమ్మతులకు సంబంధించి డిజైన్లు సిద్ధం చేయాలని సూచించారు. డిసెంబరు వరకు చేయాల్సిన పనులపైన పూర్తి షెడ్యూల్ సిద్ధం చేయాలన్నారు. పనుల్లో జాప్యం జరగడానికి వీలు లేదని, నిధుల విషయంలో ఇబ్బంది రానివ్వమని స్పష్టం చేశారు. మేడిగడ్డ వద్ద బేస్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. పనులు ప్రారంభం అయ్యాక తాను స్వయంగా వచ్చి పరిశీలిస్తానని చెప్పారు. ఈ సమావేశంలో సీఎస్ కె.రామకృష్ణారావు తదితరులున్నారు.

## 2,322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల ఫలితాలు విడుదల

- రేవంత్ పాలనలో 12,649 ఆరోగ్య శాఖ పోస్టుల భర్తీ
- మరో 4,500 పోస్టుల భర్తీకి కసరత్తు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 9:

వైద్యారోగ్యశాఖలో మరో భారీ నియామక ప్రక్రియ పూర్తి అయింది. 2,322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల తుది ఫలితాలను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు గురువారం విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థుల జాబితాను బోర్డు తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. పారదర్శకత కోసం పరీక్ష రాసిన సుమారు 42 వేల మంది అభ్యర్థుల వివరాలను కూడా బోర్డు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దామోదర్ రాజనర్సింహా ఆరోగ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇప్పటివరకు 12,649 మిగతా 2లో..





## 3 రాష్ట్రాల్లో పోలింగ్ ప్రశాంతం

- పుదుచ్చేరిలో రికార్డు స్థాయి ఓటింగ్
- అసోం, కేరళంల్లోనూ పెరిగిన పోలింగ్

2లో..



## రేపు ఇంటర్ ఫలితాలు!

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 9:

ఇంటర్ పరీక్షా ఫలితాలు శనివారం విడుదలయ్యే అవకాశాలున్నాయి. ఫిబ్రవరి ౨౫న ప్రారంభమైన ఈ పరీక్షలు మార్చి ౧౮తో ముగిశాయి. సమాధాన పత్రాల మూల్యాంకనం గతనెలాఖరులోనే పూర్తయింది. అన్ని సబ్జెక్టులు ఉత్తీర్ణులై కేవలం ఒక సబ్జెక్టులో ఒకటి రెండు మార్కులతో ఫెయిలైన విద్యార్థుల సమాధానపత్రాలను ఈసారి మళ్లీ మూల్యాంకనం చేశారు. ఈ ప్రక్రియ కూడా ఇటీవ లే ముగిసింది. విద్యాశాఖ బాధ్యతలు చూస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి అనుమతి తీసుకుని ఫలితాలను ఈనెల ౧౧న విడు దల చేయాలని అధికారులు భావిస్తున్నా రు. ఈసారి ఇంటర్ పరీక్షలకు మొత్తం ౯,౯౭,౦౭౫ మంది హాజరయ్యారు. వీరి లో ౪,౮౯,౧౨౬ మంది ప్రథమ సంవత్సరం, ౫,౦౭,౯౪౯ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు.

## సీజ్‌ఫైర్ డైలమా..

- లెబనాన్, హార్ముజ్‌పై భిన్న వాదనలు..
- రేపటి ఇస్లామాబాద్ చర్చలపై సందిగ్ధత
- ఇరాన్ యురేనియంపైనా అస్పష్టత
- పాక్ మధ్యవర్తిత్వంపై మాకు నమ్మకం లేదు
- ఇజ్రాయెల్ రాయబారి
- తుది ఒప్పందం వరకు ఇరాన్‌లోనే బలగాలు
- ఉల్లంఘనలు జరిగితే భారీ దాడులు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక

దుబాయ్: బీరుట్‌పై ఇజ్రాయెల్ కురిపించిన బాంబుల వర్షం తీవ్రతకు ఇరాన్ యుద్ధంలో తాత్కాలి క కాల్పుల విరమణ గురువారం కుంటుపడింది. హార్ముజ్ జలసంధిపై ఇరాన్ మరింత పట్టుబిగించి నౌకల రవాణాను పూర్తిగా మళ్లీ అడ్డుకోవడంతో శనివారం ఇరాన్, అమెరికా మధ్య ఇస్లామాబాద్‌లో జరగవలసి ఉన్న చర్చలపై అనిశ్చితి నెలకొంది. మిగతా 2లో..



మిగతా 2లో..

సంపుటి: 1 సంచిక: 314 వార్త వేదిక సూర్య || శుక్రవారం, 10 ఏప్రిల్, 2026 ||

# సీజ్‌ఫైర్ డైలమా..

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం రాత్రి కాల్పుల విరమణ తర్వాత తమదే విజయమని ప్రకటించుకున్న ఇరాన్, అమెరికా పరస్పరం ఒత్తిడి పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తున్నది. చమురు రవాణాకు అత్యంత కీలక జలమార్గమైన హొ ర్ముజ్ జలసంధిలో ఇరాన్ సైన్యం మందుపాతరలు అమర్చినట్లు పాక్షిక అధికారిక వార్తా సంస్థలు తెలిపా యి. ఒప్పందంలోని అంశాలను నెరవేర్చకపోతే గతం లో కన్నా బలంగా అమెరికా బలగాలు దాడి చేస్తాయ ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను హెచ్చరించగా కాల్పుల విరమణ ఒప్పందంలో ఇజ్రా యెల్, హెజ్బొల్లా మధ్య ఘర్షణలకు విరామాన్ని చేర్చా రా అన్న విషయమై భిన్న వాదనలు వినవస్తున్నాయి. ఫిబ్రవరి 28న యుద్ధం ప్రారంభమయ్యాక బుధవా రం మొదటిసారి బీరుట్‌పై ఇజ్రాయెల్ భీకర స్థాయిలో విరుచుకుపడింది. ఈ దాడుల్లో వందలాది మంది మరణించారు. ఉద్రిక్తతలకు కేంద్ర బిందువుగా ఉన్న ఇరాన్ వద్ద ఉన్న శుద్ధిచేసిన యురేనియం నిల్వల గతి ఏమిటి, జలసంధి గుండా నౌకల సాధారణ రాకపోకలు ఎప్పుడు, ఎలా పునఃప్రారంభమవుతాయి, ఈ ప్రాంతంలోని సాయుధ తీవ్రవాద గ్రూపులకు మద్దతు ఇచ్చే ఇరాన్ సామర్థ్యానికి ఏమవుతుంది? అనే విషయాలపై కూడా ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.



### పాక్ మధ్యవర్తిత్వంపై మాకు నమ్మకం లేదు

జెరూసలేం: ఇరాన్-అమెరికా మధ్య శాంతి చర్చలకు ఇస్లామాబాద్ వేదికగా మారింది. ఈ తరుణంలో ఇండియాలో ఇజ్రాయెల్ రాయబారి రీవెన్ అజార్ పాకిస్థాన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌ను ఇజ్రాయెల్ నమ్మటం లేదన్నారు. చర్చల సందర్భంగా తలెత్తే పరిస్థితిని పరిష్కరించడానికి అమెరికా మిత్రులపై ఆధారపడుతున్నా మని చెప్పారు. పశ్చిమాసియాలో ఇరాన్‌తో సాగుతున్న యుద్ధంపై బుధవారం కీలక ప్రకటన వెలువడిన సంగతి తెలిసిందే. రెండు వారాలపాటు తాత్కాలిక కాల్పుల విరమణ ప్రకటించిన అమెరికా-ఇరాన్.. ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలకు సిద్ధమవుతున్నాయి. యుద్ధ సంక్షోభంపై ఇరు వర్గాల మధ్య జరగనున్న ముఖాముఖి చర్చలకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వబోతున్నది.

### తుది ఒప్పందం వరకు ఇరాన్‌లోనే బలగాలు

న్యూఢిల్లీ: కాల్పుల విరమణపై తుది ఒప్పందం కుదిరి అది పూర్తిగా అమలు జరిగే వరకు ఇరాన్ లోపల, చుట్టూ అమెరికా సైనిక బలగాల మోహరింపు కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ప్రకటించారు. పశ్చిమాసియాలో కాల్పుల విరమణ పరిస్థితులు సంక్లిష్టంగా ఉన్న నేపథ్యంలో ఇరాన్‌పై ఒత్తిడిని కొనసాగించాలని ట్రంప్ భావిస్తున్నట్లు ఈ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. ఇప్పటికే గణనీయంగా బలహీనపడిన శత్రువును ఎదుర్కొనడానికి, నాశనం చేయడానికి అవసరమైన అదనపు మందుగుండు సామగ్రి, ఆయుధాలు, అన్ని అమెరికా నౌకలు, విమానాలు, సైనిక సిబ్బంది ఒప్పందం కుదిరి, పూర్తిగా అమలయ్యే వరకు ఇరాన్‌లోపల, దాని పరిసర ప్రాంతాలలోనే ఉంటాయి అని ట్రూత్ సోషల్‌లో ట్రంప్ తెలిపారు. అవగాహన ఉల్లంఘన తీవ్ర సైనిక ప్రతిస్పందనకు దారితీయగలదని ఆయన హెచ్చరించారు. ఏ కారణం చేతనైనా దీన్ని పాటించకపోతే అప్పుడు కాల్పులు మొదలవుతాయని, మునుపెన్నడూ ఎవరూ చూడనంత శక్తివంతమైనవిగా ఉంటాయని ట్రంప్ హెచ్చరించారు. అమెరికా కీలక లక్ష్యాలను పునరుద్ఘాటిస్తూ ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదని, హొర్ముజ్ జలసంధి తెరిచి, సురక్షితంగా ఉండాలని ఆయన తెలిపారు.

# జీవన్‌రెడ్డికి సాదర ఆహ్వానం

జగిత్యాల, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 9: సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన జననేతగా జీవన్‌రెడ్డికి పేరుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు స్పష్టం చేశారు. ఆయన బీఆర్ఎస్‌తో కలిసి ప్రయాణించేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉందని, సాదరంగా ఆయనను పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. గురువారం జగిత్యాలలోని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి ఇంటికి ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల నేతలతో కలిసి కేటీఆర్ చేరుకున్నారు. ఆయనతో గంటపాటు సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్‌తో జీవన్‌రెడ్డికి మంచి అనుబంధం, స్నేహం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రజల మోముల్లో చిరునవ్వులు తిరిగి రావాలంటే కేసీఆర్ పాలన రావాలని మాజీమంత్రి జీవన్‌రెడ్డి సైతం కోరుకుంటున్నారని, అందులో భాగంగానే బీఆర్ఎస్‌తో కలిసి ప్రయాణం సాగించేందుకు ఆయన సిద్ధపడ్డారని చెప్పారు. తెలంగాణ పునర్నిర్మాణంలో జీవన్‌రెడ్డి లాంటి అనుభవం, ప్రజా సంబంధాలు కలిగిన రాజకీయ నేత ఉండాలని కేసీఆర్ గతంలోనే అభిలాషించారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే మాజీ ఎంపీ బీ వినోద్‌కుమార్ ద్వారా జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్‌లోకి రావాలని కేసీఆర్ ఆహ్వానించినట్టు పేర్కొన్నారు. అయితే నిబద్ధత కలిగిన నాయకుడిగా జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌లోనే కొనసాగుతానంటూ ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించినట్టు తెలిపారు. అయినా నాటి నుంచి నేటివరకు కేసీఆర్, జీవన్‌రెడ్డి మధ్య వ్యక్తిగత అభిమానం, గౌరవం అలాగే కొనసాగాయని చెప్పారు. జీవన్‌రెడ్డి 2014లో బీఆర్ఎస్ హవాను తట్టుకొని సైతం ఎమ్మెల్యేగా జీవన్‌రెడ్డి విజయం సాధించారని చెప్పారు. 2014 జూన్ 2న సీఎంగా కేసీఆర్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లాల పర్యటనను ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోనే ప్రారంభించారని గుర్తు చేశారు. కరీంనగర్ జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో తొలిసారిగా మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన తామంతా ఆసక్తిగా సమావేశాన్ని గమనించామన్నారు. సీఎం హోదాలో కేసీఆర్, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ప్రతిపక్ష ఎమ్మెల్యే అయిన జీవన్‌రెడ్డికే తొలిసారిగా మాట్లా డే అవకాశం ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఆనాటి ప్రసంగంలో జగిత్యాల జిల్లాలో గోదావరినదిపై బోర్నపెల్లి-చిన్నబెల్లాల గ్రామాల మధ్య వంతెన నిర్మాణానికి రూ. 75 కోట్లు మంజూరు చేయాలని జీవన్‌రెడ్డి కోరారని గుర్తు చేశారు. ప్రతిపక్ష నాయకుడు చేసిన విజ్ఞప్తిపై కేసీఆర్ నిమిషాల వ్యవధిలోనే రూ. 75 కోట్లను మంజూరు చేశార ని తెలిపారు. జగిత్యాల జిల్లాలోని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ, నిజాం షుగర్ ఫ్యాక్టరీ గురించి జీవన్‌రెడ్డి ప్రస్తావించిన సమయంలో కేసీఆర్ మాట్లాడుతూ, షుగర్ ఫ్యాక్టరీలను సహకార రంగంలో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించినట్టుగా తెలిపారు. ప్రభుత్వం నుంచి రూ.300కోట్లు పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని, సంఘానికి జీవన్‌రెడ్డే అధ్యక్షుడిగా కొనసాగాలని కోరారని గుర్తుచేశారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి వాడిన భాష అభ్యంతరకరంగా ఉందని కేటీఆర్ మండిపడ్డారు. ఎంత కండలు తిరిగిన పహిల్వాన్ అయినా మూడు నెలల్లో పిల్లలు పుట్టించగలడా..? అని వ్యాఖ్యానించడం సరికాదని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలపై నిలదీస్తే ఇలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి అసభ్యకరమైన, అహంకారపూరితమైన ధోరణిని ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి అధికార మత్తులో పెద్దలు కేసీఆర్‌ను, తెలంగాణ కోసం పోరాటం చేసిన కాంగ్రెస్ పెద్దలను అవమానించే విధంగా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఆయన పనితీరుపై నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సైతం విసిగిపోయారని విమర్శించారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుమారుడి వివాహానికి తాను హాజరైన సందర్భంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే ఈ విషయాన్ని తనతో పంచుకున్నారని తెలిపారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని వారే చెబుతున్నారని వివరించారు. మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్‌లోకి సా దరంగా ఆహ్వానిస్తున్నామని కేటీఆర్ చెప్పారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ సూచనల మేరకు జీవన్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే కేసీఆర్‌తో జీవన్‌రెడ్డి భేటీ అవుతారని, తర్వాత పార్టీలో చేరే తేదీతో పాటు ఇతర అంశాలన్నీ ఖరారు అవుతాయని తెలిపారు. పార్టీలో ఆయనకు సముచిత స్థానం, గౌరవం దక్కుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాగా, బీఆర్ఎస్ పార్టీ ప్లీనరీ జగిత్యాలలో ఉంటుందా..? అని పాత్రికేయులు ప్రశ్నించగా, తినబోతూ రుచి అడగడం ఎందుకు అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు. జీవన్‌రెడ్డిని ఆహ్వానించాలనుకున్న సమయంలో బీఆర్ఎస్ జిల్లా శాఖ చూపిన ఐక్యత, అభిమానానికి ధన్యవాదాలు తెలిపారు. జీవన్‌రెడ్డిని పార్టీలోకి విషయాన్ని బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మె ల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ దావ వసంతాసురేశ్‌కు తెలుపగా వారు సంతోషించారని పేర్కొన్నారు. గురువారం వారంతా తరలివచ్చి మద్దతు పలుకడం సంతోషంగా ఉందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి రెండున్నరేండ్ల పాలనపై ప్రజల్లో ఆక్రోశం వెల్లువెత్తుతున్నదని కేటీఆర్ స్పష్టంచేశారు.ప్రజా సమస్యల దృష్టి మళ్లింపు రాజకీయాలు తప్పా సీఎం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఏవీ లేవని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి రెండున్నరేండ్ల కాలంలో మూడుసార్లు రైతుబంధును విజయవంతంగా ఎగ్గొట్టారని పేర్కొన్నారు. పంటకు రూ.9వేల కోట్ల చొప్పున లెక్కించినా 27 వేల కోట్ల రూపాయలు రైతబంధు పేరిట 70 లక్షల మంది రైతులకు రేవంత్ సర్కార్ బాకీ పడిందని తెలిపారు.








# గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లు చేయండి

• సీఎస్ రామకృష్ణారావు

హైదాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 9:

గోదావరి పుషరాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుం డా విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. పుషరాల ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా కందకుర్తి నుంచి బాసర, భద్రాచలం వరకు 8 జిల్లాల్లో గోదావరి పరీవాహక ప్రాంతం ఉన్నందున భక్తులు తరలివస్తారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు ఉండాలని సూచించారు.



అందుకు ప్రతిపాదనలు రూపొందించి క్యాబినెట్ సబ్‌కమిటీకి సమర్పించాలని ఆదేశించారు.

# మహిళా బిల్లుపై కేంద్రం ఏకపక్ష నిర్ణయం: కవిత

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 9:

కేంద్ర కేబినేట్ ఏకపక్ష నిర్ణయంతో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజనతో మహిళా బిల్లును ముడిపెట్టడం మహిళలకు అన్యాయం చేయడమేనని పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన కాకుండా, 2027లో జరగబోయే జనగణన తర్వాతే మహిళా రిజర్వేషను ప్రకటించాలని గురువారం విడుదల చేసిన ఓ వీడియో సందేశంలో డిమాండ్ చేశారు. ఈసారి జనగణనలో బీసీల లెక్కలు తేలిన తర్వాతే బీసీ మహిళలకు రిజర్వేషన్లలో ప్రత్యేక సబ్ కోటా కల్పించాలని స్పష్టం చేశారు. కొన్నిరోజుల్లో ఈ బిల్లుమీద చర్చ పెడతామని కేంద్రం చెబుతోందని, ఈ నేపథ్యంలో తక్షణమే అన్ని పార్టీలకు బిల్లు ప్రతులను అందజేయాలని కోరారు.

## రిటైర్డ్ ఉద్యోగుల జీవితాలతో ఆటలొద్దు

(మొదటి పేజీ తరువాయి)

చెల్లించాలని గురువారం నాటి విచారణ జాబితాలో 754 పిటిషన్లు ఉన్నాయని.. అందులో ఒక్కో పిటిషన్‌లో ఒకటి నుంచి పది మంది పిటిషనర్లుగా ఉండే అవకాశం ఉందని తెలిపింది. ఒక్కో పిటిషన్ వారీగా ఎవరెవరికి ? ఎంత ? బకాయిలు చెల్లించారో వివరిస్తూ అమలు నివేదికను సమర్పించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. విచారణను జూన్ 10కి వాయిదా వేస్తున్నామని.. అప్పటివరకు తమకు బకాయిలు రాలేదని ఏ ఒక్కరూ చెప్పకూడదని తెలిపింది. ఈ ఆదేశాలు అమలు కాకపోతే ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తమ ఎదుట ప్రత్యక్షంగా హాజరై వివరణ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. తమకు రావాల్సిన రిటైర్‌మెంట్ ప్రయోజనాలను ప్రభుత్వం చెల్లించడం లేదంటూ వివిధ శాఖల నుంచి రిటైర్ అయిన పోలీసులు, టీచర్లు, ఇంజనీర్లు, ఇతర ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. వీటిపై గతంలో విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ధర్మాసనం.. ఏప్రిల్ 9 నాటికి మొత్తం బకాయిలు చెల్లించాలని, లేకపోతే ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి ప్రత్యక్షంగా హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. తాజాగా గురువారం ఈ పిటిషన్లు మళ్లీ విచారణకు వచ్చాయి.

ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. గురువారం నాటి విచారణ జాబితాలో మొత్తం 754 పిటిషన్లు ఉన్నాయని.. ఇందులో 737 పిటిషన్లలో ఉన్న దాదాపు 4 వేల మందికి చెల్లించామన్నారు. టోకెన్ నెంబర్ల విషయంలో సాంకేతిక సమస్యలున్న 400 మందికి మాత్రమే నిధులు విడుదల కాలేదని తెలిపారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేశామన్నారు. బకాయిలు విడుదలైన నేపథ్యంలో చాలామంది పిటిషనర్లకు చెందిన న్యాయవాదులు ప్రస్తుత విచారణకు హాజరు కాలేదని.. కొంతమంది న్యాయవాదులే ఉన్న విషయాన్ని గమనించాలని కోరారు. కొంతమంది న్యాయవాదులు బకాయిలు వచ్చాయో? లేదో? తమ క్లయింట్లను కనుక్కోలేదని పేర్కొన్నారు. ఈ వాదనలను పిటిషనర్ల న్యాయవాదులు వ్యతిరేకించారు. క్లయింట్లతో మాట్లాడామని.. నిధులు రాలేదని.. ప్రస్తుతం విచారణ జాబితాలో 754 పిటిషన్లలో కేవలం 221 పిటిషన్లలో మాత్రమే బకాయిలు విడుదలయ్యాయని పేర్కొన్నారు. ఈ వాదనను ప్రభుత్వ న్యాయవాది వ్యతిరేకించారు. తన వద్ద ట్రెజరీ విభాగం అందజేసిన నివేదిక ఉందని, కావాలంటే తనిఖీ చేసుకోవచ్చని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. కొంతమందికి ఇంకా రిటైర్‌మెంట్ ప్రయోజనాల బకాయిలు రాలేదు.. అంటున్నారు కాబట్టి.. 221 పిటిషన్లు పోగా మిగిలిన పిటిషన్లలో కేసుల వారీగా చెల్లింపుల వివరాలతో అమలు నివేదిక సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. జూన్ 10 నాటికి మొత్తం పిటిషనర్ల అందరి బకాయిలు క్లియర్ కావాల్సిందే అని పేర్కొంది.

## 2,322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పోస్టుల భర్తీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ఇంకా మరో 4,500 పోస్టుల భర్తీకి కసరత్తు కొనసాగుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఎన్నడూ లేనివిధంగా ఈ రెండేళ్లలోనే ఇన్ని వేల పోస్టులను భర్తీ చేయడం గమనార్హం. కేవలం నియామకాలు మాత్రమే కాకుండా, ప్రభుత్వ ఆసుపత్రులను అన్నివిధాలా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అధికారులు అన్నారు. కోర్టు కేసులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నియామకాల ప్రక్రియ వేగంగా సాగేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. గతంలో ఎంబీబీఎస్ సీట్లు ఇవ్వడానికి అడ్డంకులు చెప్పిన జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ), కొత్తగా 10 మెడికల్ కాలేజీల్లో పీజీ సీట్లను మంజూరు చేసిందని, ఈ ఏడాది మరో 250కి పైగా పీజీ సీట్ల కోసం వైద్యవిద్యాశాఖ ఎన్ఎంసీకి దరఖాస్తు చేసిందని చెప్పారు. ఇవేగాకుండా, జిల్లా సెకండరీ కేర్ హాస్పిటళ్లలో కొత్తగా 5 పీజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. తద్వారా జిల్లాస్థాయిలోనే ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు వెల్లడించారు.

## ఆలయాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాల్సిందే..

(మొదటి పేజీ తరువాయి)

కాదు. ఈ ఆచారాన్ని సుప్రీంకోర్టు పక్కనపెట్టి హిందువులు అందరికీ ప్రవేశం కల్పిస్తూ నాడు తీర్పు చెప్పింది. దీనిని గుర్తు చేస్తూ, ఆలయాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాలని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. ఈ అభిప్రాయంతో జస్టిస్ అరవింద్‌కుమార్ ఏకీభవించారు.

### స్త్రీ దేవతలకు మగవాళ్లు భక్తులు..

కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు కొనసాగించారు. దేశంలో కొన్ని ఆలయాల్లో మహిళలకు ప్రవేశం లేనట్లుగానే.. మరికొన్ని ఆలయాల్లో పురుషులకు కూడా ప్రవేశం ఉండదని, ఉన్నా కూడా ఆంక్షలతో కూడిన అనుమతి మాత్రమే ఉంటుందని.. ఇవన్నీ విశ్వాసాలు, ఆచారాల్లో భాగమేగానీ.. లింగ వివక్షకు సంబంధించినవి కావన్నారు. అందువల్లే, ఈ అంశం న్యాయసమీక్ష కిందికి రాదని స్పష్టం చేశారు. పురుషులను అనుమతించని, ఆంక్షలతో మాత్రమే అనుమతించే ఆలయాల గురించి చెబుతూ.. కేరళలోని అట్టుకల్ భగవతి, చక్కులతుకవు, కొట్టన్‌కులంగర శ్రీదేవి ఆలయాలు, పుష్కర్‌లోని బ్రహ్మ ఆలయం, కన్యాకుమారిలోని భాగవతి అమ్మన్ ఆలయం, బిహార్ ముజఫర్‌పూర్‌లోని మాతా ఆలయం, అసోంలోని కామరూప కామాఖ్య ఆలయాల్లో అమలవుతున్న సంప్రదాయాలను వివరించారు. హిందూమతం మహిళలకు పురుషులతో సమానస్థాయి మాత్ర మే కాదు.. అంతకంటే గౌరవనీయమైన స్థానం ఇచ్చిందని, చారిత్రకపూర్వ కాలం నుంచి కూడా స్త్రీత్వాన్ని పూజించే సంప్రదాయం ఉందని తెలిపారు. స్త్రీ దేవతల్ని పూజించి, వారికి పురుషులు కూడా భక్తులుగా మారే సంప్రదాయం హిందూమతంలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదన్నారు.

## 3 రాష్ట్రాల్లో పోలింగ్ ప్రశాంతం

న్యూఢిల్లీ: ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అసోం, కేరళతోపాటు పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంత అసెంబ్లీ ఎన్నికల్లో గురువారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు పోటెత్తారు. పుదుచ్చేరిలో రికార్డు స్థాయిలో 89.87 శాతం ఓటింగ్ నమోదు కాగా, 2021 కంటే ఎక్కువగా అసోంలో 85.64 శాతం పోలింగ్ రికార్డయింది. ఇక కేరళంలో 78.24 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 1964లో ఫ్రాన్స్ నుంచి భారత్‌లో విలీనమైన తర్వాత పుదుచ్చేరిలో అత్యధిక పోలింగ్ శాతం నమోదు కావడం ఇదే ప్రథమం. భానుడి ప్రతాపాన్ని లెక్క చేయక ఓటర్లు ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు.

# చౌటుప్పల్ మండల కేంద్రంలో యాదవ్ రాజకీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

### - యాదవుల హక్కుల సాధనకు ఐక్యతే మార్గమని పిలుపు



చౌటుప్పల్ మార్చి 9 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ్ రాజకీయ సదస్సుకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక యాదవ నాయకులు, కార్యకర్తలు, యువత, మేధావుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. సమాజ అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం, హక్కుల సాధన లక్ష్యంగా ఈ కార్యక్రమం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదవ్ జేఏసీ వైస్ చైర్మన్ చిలుకల శ్రీనివాస్ యాదవ్ గారు హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. అలాగే మండల అధ్యక్షులు చినుకాని మల్లేష్ యాదవ్ గారు, గౌరవ అధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ గారు, ప్రధాన కార్యదర్శి గంగనబోయిన వెంకటేష్ యాదవ్ గారు, రొండే నర్సింహ యాదవ్, పాండు యాదవ్, యముడాల సాయి కృష్ణ యాదవ్, అర్రగోని మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. నాయకులందరూ సమాజ సమస్యలపై తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మాట్లాడిన యాదవ్ నాయకులు యాదవులు ఐక్యంగా ఉంటేనే సమాజానికి న్యాయం సాధ్యమని పేర్కొన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా యాదవులు వెనుకబడటానికి ప్రధాన కారణం ఐక్యత లోపమని వారు అభిప్రాయపడ్డారు. అందుకే ప్రతి యాదవుడు ఒకే వేదికపైకి వచ్చి తమ హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం యాదవ సమాజాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలంటే యాదవులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ చైర్మన్ నియమించాలని, కనీసం 5000 కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. యాదవ యువత విద్యాభివృద్ధి కోసం యాదవ్ హాస్టల్‌ను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఇది సమాజంలోని పేద మరియు మధ్య తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని నాయకులు వివరించారు. ఇంకా, జనాభా ప్రాతిపదికన యాదవులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని, రాజకీయాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రివర్గంలో యాదవులకు మంత్రి పదవి ఇవ్వడం అత్యవసరమని స్పష్టం చేశారు. యాదవులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారికి తగిన గుర్తింపు, ప్రాధాన్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవ జేఏసీ ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే యాదవ్ రాజకీయ సదస్సును విజయవంతం చేయడానికి ప్రతి యాదవ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది యాదవ నాయకులు పాల్గొని సమాజ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా యాదవ సమాజంలో ఒక కొత్త ఉత్సాహం, చైతన్యం నెలకొన్నదని, భవిష్యత్తులో మరింత బలమైన ఉద్యమాలకు ఇది నాంది అవుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. యాదవుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం యాదవ సమాజానికి ఒక దిశానిర్దేశకంగా నిలిచింది. ఐక్యత, చైతన్యం, రాజకీయ శక్తితో ముందుకు సాగితే యాదవుల లక్ష్యాలు ఖచ్చితంగా నెరవేరుతాయని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఐఐటి -జె ఈ ఈ/నీట్/ఎంసెట్ పరీక్షల కోసం ఉచిత గ్రాండ్ టెస్ట్ కరపత్రం ఆవిష్కరించిన ఎమ్మార్వో మీరాబాయి





చౌటుప్పల్ ఏప్రిల్ 9 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని గురువారం సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ రత్నం ఫౌండేషన్ లో జరుగుతున్న ఉచిత శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు విద్యార్థులు చదువుకొని ఐఐటి నీట్ ఎంసెట్ పరీక్షలు ఉత్తీర్ణ సాధించాలని ఎమ్మార్వో తెలిపారు ఐఐటి–జేఈఈ/నీట్/ఎంసెట్ పరీక్షల అవగాహన కోసం ఉచిత మెగా గ్రాండ్ టెస్ట్.. గురువారం చౌటుప్పల్ లోని రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత శిక్షణ కార్యక్రమంలో భాగంగా, స్థానిక చౌటుప్పల్ ఎమ్మార్వో చేతుల మీద ఏప్రిల్ 26న జరగబోయే ఐఐటి–జేఈఈ/నీట్/ఎంసెట్ పరీక్షలు అవగాహన కోసం జరిగే మెగా గ్రాండ్ టెస్ట్లు వినియోగించుకోవాలని, రత్నం ఫౌండేషన్ వారు పేద విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్న శిక్షణను అభినందించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఐఐటి–జేఈఈ/నీట్/ఎంసెట్ పరీక్షల లోమంచి ఫలితాలు పొందాలని , మంచి భవిష్యత్తు కోసం కష్టపడాలని, కోచింగ్ కి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు, ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎమ్మార్వో , రత్నం ఫౌండేషన్ చైర్మన్ యు .,మల్లేష్ , అధ్యాపక బృందం, రామయ్య మల్లేశారు, సనా మేడం, యాదాద్రి ఆర్ టి ఐ జిల్లా అధ్యక్షుడు దబాటి శేఖర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 'ప్రజాపాలన 99 రోజుల కార్యక్రమం'



### రాజేంద్రనగర్ ఆరోగ్య శిబిరంకు విశేష స్పందన

### - అప్రమత్తంగా ఉంటేనే ఆరోగ్యం: డాక్టర్ గద్దె చేతన్

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 09 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన 99 రోజుల కార్యక్రమం'లో భాగంగా రాజేంద్రనగర్ మండల పరిధిలో గురువారం భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాజేంద్రనగర్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో డాక్టర్ గద్దె చేతన్ సుమారు 250 మంది బాధితులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్రధానంగా రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్) వంటి అసంక్రమిత వ్యాధులపై స్క్రీనింగ్ నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి మందులను అందజేశారు. వైద్య పరీక్షల అనంతరం డాక్టర్ గద్దె చేతన్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజలు ఆరోగ్య విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఎండల తీవ్రత పెరుగుతున్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కలుషిత నీటి వల్ల వచ్చే అతిసారం (డయేరియా) వంటి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెబుతూ.. సురక్షిత ప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రులనే ఆశ్రయించాలని ఆయన కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆరోగ్య సేవలు, పరీక్షలు మరియు మందులను ప్రతి పేదవాడు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు అండాలు, అనురాధ, ఆశా కార్యకర్తలు టి. మీనా, ఈ. మీనా తో పాటు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బంది మరియు నవజ్యోతి యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.







## మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రావుతో చర్చ

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 09 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసురత్నం, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి గురువారం మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రావును బంజారాహిల్స్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరంగా తెలియజేశారు. సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రావు, ఈనెల 20వ తేదీ తరువాత కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, యూనియన్ నాయకులను కూడా వెంట తీసుకెళ్లి ప్రభుత్వంతో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అనంతరం వనంపల్లి జైపాల్ రెడ్డి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రావును శాలువాతో సన్మానించారు.

## అత్తాపూర్‌లో పాన్ షాప్ యజమానిపై హత్యాయత్నం

### సిగరెట్ ఇవ్వలేదని హాకీ స్టిక్స్‌తో దాడి చేసిన నలుగురు అరెస్ట్

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 09 ( వార్త వేదిక సూర్య ) :




అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపిన పాన్ షాప్ యజమాని షేక్ వసీంపై దాడి ఘటనను పోలీసులు ఛేదించారు. కేవలం సిగరెట్ ఇవ్వలేదనే చిన్న కారణంతో హత్యాయత్నానికి పాల్పడిన నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

శాస్త్రిపురం కింగ్స్ కాలనీకి చెందిన షేక్ వసీం (37) పిల్లర్ నెం. 217 వద్ద ఉన్న అర్మాన్ హోటల్ ఎదురుగా పాన్ షాప్ నడుపుతున్నాడు. ఈ నెల 2వ తేదీ తెల్లవారుజామున షాప్ తెరుస్తున్న సమయంలో కొందరు దుండగులు వచ్చి సిగరెట్లు అడిగారు. అయితే షాప్ ఇంకా పూర్తిస్థాయిలో తెరవలేదని, సిగరెట్లు లేవని వసీం చెప్పడంతో నిందితులు అసభ్య పదజాలంతో దూషించి వెళ్ళిపోయారు. అనంతరం నిందితులు తమ అనుచరులతో కలిసి హాకీ స్టిక్స్‌తో తిరిగి వచ్చి వసీంపై విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ ఘటనలో బాధితుడి తల, ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు బాధితుడిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.

బాధితుడి ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసును అత్యంత వేగంగా దర్యాప్తు చేశారు. ఇప్పటికే మహ్మద్ ముష్తాక్ అలియాస్ సల్మాన్, మహ్మద్ రహీముద్దీన్ అనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా.. పరారీలో ఉన్న మిగిలిన ఇద్దరు నిందితులు మిర్ మహ్మద్ అలీ అలియాస్ ఇర్ఫాన్ బిల్లా, మహ్మద్ మొయినుద్దీన్ అలియాస్ మొయిన్ పటేల్‌లను కూడా తాజాగా అదుపులోకి తీసుకున్నారు. వీరిని గురువారం కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ కేసులో నిందితులపై హత్యాయత్నం కింద సెక్షన్లు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## బీజేపీ తోనే సంక్షేమ పథకాలు సాధ్యం

### మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, ఏప్రిల్ 09(వార్త వేదిక సూర్య)



బీజేపీ పార్టీ సంక్షేమ పథకాలలో కట్టుబడి ఉంటుందని మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అన్నారు. గురువారం ఓల్డ్ మారేడ్పల్లి లో నిర్వహించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్డు రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి హాజరై లబ్ధిదారులకు ఇళ్ల పథకాల ఫామ్ లను అందచేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, హౌసింగ్ పిడి అశోక్, ఆర్డీఓ సాయిరాం తదితరులు పాల్గొన్నారు

## పంచవటి కాలనీ హిందూ సమ్మేళనం బ్రోచర్ ఆవిష్కరణ

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 09 ( వార్త వేదిక సూర్య ) :



పంచవటి కాలనీలో రాబోయే హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనం ఈ నెల 12వ తేదీన, ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు రోడ్ నెం. 19/21లోని మున్సిపల్ పార్క్‌లో నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా పంచవటి కాలనీ రామాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ మరియు వికాస కమిటీ గౌరవ సలహాదారులు సీతారాం దూళిపాల, సెక్రటరీ కె.వి. రామారావు, ప్రెసిడెంట్ బసవరాజు చేతుల మీదుగా బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ నివాసులు, రామాలయం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## అల్లి అంజన్ ఆధ్వర్యంలో ఘనంగా NSUI 56 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నల్గొండ టౌన్ ఏప్రిల్ 9 (వార్త వేదిక సూర్య)

ఈ సందర్భంగా నల్గొండ పట్టణం లో నాగార్జున డిగ్రీ కాలేజీ లో చీూఖ× నల్గొండ జిల్లా నాయకులు అల్లి అంజన్ యాదవ్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కేక్ కటింగ్ చేశారు. అనంతరం అల్లి అంజన్ మాట్లాడుతూ.. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఎంతోమంది తొలి తరం నాయకులకు చీూఖ× ఒక శక్తివంతమైన వేదికను కల్పించిందన్నారు. ఇక్కడ తమ ప్రస్థానాన్ని ప్రారంభించిన వారిలో అనేకులు నేడు ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా మరియు ముఖ్యమంత్రులుగా కూడా దేశానికి సేవలందిస్తున్నారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా, చీూఖ× లక్షలాది మంది విద్యార్థులకు వారి విద్యాపరమైన ప్రస్థానంలో సహాయపడింది; వారిలో అనేకులు ఇప్పుడు దేశ నిర్మాణంలో తమ వంతు కృషి చేస్తున్నారని, విద్యార్థుల సమస్యలను లేవనెత్తడంలోనూ, మన దేశ సామాజిక ఐక్యతను పరిరక్షించడంలోనూ చీూఖ× ఎల్లప్పుడూ అగ్రభాగాన నిలిచిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో చీూఖ× నల్గొండ జిల్లా నాయకులు బైరు ప్రసాద్గౌడ్ , గోపగోని సాయిగౌడ్ కుమార్, తన్నీరు శ్రవణ్, బచ్చలాకూరి హర్ష, శిరీశాల వెంకటస్వామి, నవీన్ యాదవ్, జడల శివ యాదవ్, చిట్టీ బాబు, తదితరులు పాల్గొన్నారు

## నకిరేకల్ పట్టణంలో అంగన్వాడీ టీచర్లకు మరియు సూపర్వైజర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ కార్యక్రమం

నల్గొండ టౌన్ ఏప్రిల్ 9 (వార్త వేదిక సూర్య)



ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:- రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు, బాలల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుదన్నారు.. అంగన్వాడీ సిబ్బంది గ్రామీణ స్థాయిలో పిల్లల పోషణ, ఆరోగ్యం, విద్యాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారనీ.. సూపర్వైజర్లు మరియు అంగన్వాడీ టీచర్లకు అందించిన మొబైల్ ఫోన్లు వారి సేవలను మరింత సమర్ధవంతంగా నిర్వహించడానికి దోహదపడతాయనీ.... పిల్లలకు పంపిణీ చేసిన యూనిఫార్మ్ లు వారి విద్యాపై ఆసక్తిని పెంచుతాయనీ... అంగన్వాడీ లను మరింత గొప్పగా తీర్చిదిద్దటానికి నా వంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంచిక: 314 వార్త వేదిక సూర్య హైదరాబాద్ శుక్రవారం, ఏప్రిల్ 10, 2026

# మురికికూపంగా ఎర్రకుంట చెరువు





### అధికారుల నిర్లక్ష్యంపై ఉస్కామూరి విజయ్ కుమార్ ఆగ్రహం

### దుర్వాసనతో స్థానికుల నరకయాతన.. వ్యాధులు ప్రబలే ప్రమాదం

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 09 ( వార్త వేదిక సూర్య ) :**
రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఎర్రకుంట చెరువు ప్రస్తుత దుస్థితిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉస్కామూరి విజయ్ కుమార్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అధికారుల బాధ్యతారాహిత్యం, ప్రజాప్రతినిధుల ఉదాసీనత వల్ల ఒకప్పుడు స్వచ్ఛంగా ఉన్న ఈ చెరువు నేడు మనుషులు అడుగుపెట్టలేని మురికికూపంగా మారిందని ఆయన విమర్శించారు. గురువారం ఆయన ఎర్రకుంట చెరువును సందర్శించి, స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ.. మధుబన్ కాలనీ, శ్రీరామ్ కాలనీ, పద్మశాలి పురం వంటి చుట్టుపక్కల కాలనీల నుంచి వచ్చే డ్రైనేజీ నీటిని ఎటువంటి శుద్ధి చేయకుండా నేరుగా చెరువులోకి వదులుతున్నారని మండిపడ్డారు. దీనివల్ల చెరువు నీరు పూర్తిగా కలుషితమై నల్లగా మారిందని, వెదజల్లుతున్న దుర్వాసనతో స్థానికులు ఇళ్లలో ఉండలేక నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దోమలు విపరీతంగా పెరిగిపోయి డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని మేము పదేపదే



హెచ్చరిస్తున్నా అధికారులు మొద్దునిద్ర పోతున్నారు" అని విజయ్ కుమార్ ధ్వజమెత్తారు. ప్రజల ఆరోగ్యం కంటే అధికారులకు కమీషన్లే ముఖ్యమా? అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ కోసం ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినా, ఆ నిధులు ఏ పనులకు వినియోగిస్తున్నారో, ఎవరి జేబుల్లోకి వెళు న్నాయో అధికారులకే తెలియాలని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వం మరియు జీహెచ్ఎంసీ అధికారులు ఇప్పటికైనా స్పందించి యుద్ధప్రాతిపదికన ఎర్రకుంట చెరువులో పేరుకుపోయిన మురికిని, గుర్రపుడెక్కను తొలగించాలని డిమాండ్ చేశారు. మురుగునీటి మళ్లింపునకు శాశ్వత పరిష్కారం చూపి, చెరువు సుందరీకరణ పనులు చేపట్టాలని కోరారు.

## తిప్పర్తిలో ఐకెపి కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్

### -బద్దం రజిత సుదీర్

### -ముఖ్యఅతిథిగా తిప్పర్తి తాసిల్దార్ రామకృష్ణ

**నల్గొండ టౌన్ ఏప్రిల్ 9 (వార్త వేదిక సూర్య)**





తిప్పర్తి గ్రామంలో ఐకేపీ మహిళా సంఘబంధల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక తాసిల్దార్ రామకృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బద్దం రజిత సుధీర్ మాట్లాడుతూ..రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటను విక్రయించుకోవడం వల్ల నష్టాలు తగ్గి లాభాలు పెరుగుతాయని పేర్కొన్నారు..

వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం ఇలాంటి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని వారి పేర్కొన్నారు.

నూతన పారిశుధ్య వాహనం ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బద్దం రజిత సుధీర్. తిప్పర్త గ్రామ పంచాయతీ పరిధిలోనీ లిశ్రీశ్రీశ్రీ త్రిపుర సుందరి దేవి ఆలయంలో నూతన పారిశుధ్య వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి వాహనం ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరసింహస్వామి, మాజీ ఎంపీటీసీ పల్లె ఎల్లయ్య, ఏపీఎం హరి, మరియు ఉపసర్పంచ్ నూకల దేవకమ్మ సైదులు, వార్డు సభ్యులు , మాజీ సర్పంచులు, సంఘ బంధం సభ్యులు, గ్రామ పెద్దలు, వంగూరి సుజాత కిరణ్, పొలగొని సర్వయ్య, తుమ్మల నాగరాజు, తండు సతీష్ గౌడ్, కిన్నెర రవి, వల్లపురెడ్డి నవీన్ రెడ్డి, చింతకుంట్ల రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్‌లో గంజాయి తాగుతూ ఎనిమిది మంది అరెస్ట్

### పట్టుబడిన వారిలో నలుగురు రౌడీషీటర్లు.. ఎన్డీపీఎస్ చట్టం కింద కేసులు



**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 09 ( వార్త వేదిక సూర్య ) :**
అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా పోలీసులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ఈ ముఠా పట్టుబడింది. వీరిపై ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.హసన్ నగర్, అత్తాపూర్ పరిసర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు బహిరంగంగా గంజాయి సేవిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీనిపై స్పందించిన పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎనిమిది మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లుగా ఉన్న మహమ్మద్ మునీరుద్దీన్, ఇబ్రహీం అలీ, నాగేందర్ నాగు, మరియు శంకర్ ఉన్నారు. మిగిలిన వారు మహమ్మద్ జకైర్ నవాజ్, మహమ్మద్ గౌస్, మహమ్మద్ రెహాన్, మహమ్మద్ సల్మాన్ లుగా గుర్తించారు. అరెస్టయిన వారిలో నలుగురు రౌడీషీటర్లు ఉండటం కలకలం రేపుతోంది. వీరంతా హసన్ నగర్, పండురంగ నగర్, సులేమాన్ నగర్ ప్రాంతాలకు చెందిన వారు. పట్టుబడిన నిందితుల్లో ఎక్కువ మంది ఆటో డ్రైవర్లు మరియు కూలీ పనులు చేసేవారని పోలీసులు తెలిపారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడి సమాజంలో అశాంతి సృష్టిస్తున్న ఇటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. గంజాయి వంటి వ్యసనాలకు యువత బానిస కాకూడదని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే భవిష్యత్తు నాశనం అవుతుందని పోలీసులు సూచించారు. గంజాయి విక్రయించినా, సేవించినా కఠినమైన జైలు శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలి




### మహిళల సమస్యల పరిష్కారం కోసం ఐద్వా ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగుతాయి

### అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 9 (వార్తా వేదిక సూర్య )**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో మహిళలకు ప్రతీ నెల □2500 ఇవ్వాలని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు.అదేవిధంగా మహిళా విద్యార్థులకు స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు అందజేస్తామని, కళ్యాణ లక్ష్మి పథకంలో □1 లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం అమలు చేయలేదని అన్నారు. దీంతో మహిళలను ప్రభుత్వం మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సబ్సిడీ ధరలను పెంచిందని, వెంటనే ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే పార్లమెంట్‌లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లును ఆమోదించి అమలు చేయాలని కోరారు.ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో 100 రోజుల పని గ్యారెంటీ సరిగా అమలు కావడం లేదని తెలిపారు. పనిచేసినా సరైన కూలి అందక కూలీలు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఉపాధి హామీ చట్టానికి తగిన నిధులు కేటాయించి, 200 పని దినాలు మరియు రోజుకు □600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇటీవల ప్రభుత్వం పంచిన బతుకమ్మ చీరలు నల్లగొండ పట్టణంలో సరైన విధంగా పంపిణీ కాలేదని విమర్శిస్తూ, ప్రతి మహిళకు చీరలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జిట్టా సరోజ, జిల్లా ఆఫీస్ బేరర్లు, చనిపోయిన నాగమణి, ఎస్కే సుల్తానా, జిల్లా కమిటీ సభ్యులు బాబు, రోజు, ఇందిరా, అరుణ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.



## సమ్మె చేస్తున్న ఆర్టిసన్స్‌ను చర్చలకు పిలవాలి

### సమస్యలను పరిష్కరించి సమ్మె ను నివారించాలి

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 9 (వార్తా వేదిక సూర్య )**
విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్స్ ను తక్షణమే కన్వర్షన్ చేయాలని, సమ్మె చేస్తున్న కార్మికులను చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద టి.వి.ఏ.సి జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె రెండో రోజు గురువారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొని సంగీభావం తెలిపి మాట్లాడుతూ.. రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టిసన్స్ సమ్మె చేస్తున్నా ప్రభుత్వం చర్చలకు పిలువకపోవడం విచారకరమని అన్నారు. విద్యుత్ సంస్థలో గత 22 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం గుర్తించింది కానీ బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ రూల్స్ ను అమలు చేస్తూ రెగ్యులర్ ఉద్యోగులకు, ఆర్టిజన్స్ కు వ్యత్యాసం కల్పించేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్ లను విద్యార్హతలను బట్టి జూనియర్ లైన్ మెన్ లు గా డిప్లొమా వారికి సబ్ ఇంజనీర్లుగా ఆఫీస్ సబార్డినేటర్ లుగా జూనియర్ అసిస్టెంట్ గా ప్రభుత్వం గుర్తించాలని కోరారు. చాలీచాలని వేతనాలతో జీవనాన్ని గడుపుతున్నారని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు కల్పించేలా కన్వర్షన్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

ప్రభుత్వం వెంటనే విద్యుత్ కార్మికులను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించి సమ్మె ను నివారించాలని కోరారు. ఈ రెండవ రోజు సమ్మెలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్, గీతా పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బు వీర స్వామీ జెఎసి జిల్లా చైర్మన్ జిట్టబోయిన లింగస్వామి, జిల్లా నాయకులు గుండ లింగారెడ్డి పెరిక శేఖర్ వేణుగోపాల్ రెడ్డి పెరమళ్ళ మురళి,అద్దంకి వెంకన్న లతీఫ్ విజయ్ ఉమాదేవి నాగమణి రమ్య సతీషు ప్రవీణ్, రమేషు నరసింహా, పవన్, మల్లయ్య, వెంకన్న , ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం నందం జిల్లా నాయకులు బాసాని వెంకటయ్య ,సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

## 40 ఏళ్ళ నిబద్ధత.. 11 రోజుల దీక్ష




**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 9 (వార్తా వేదిక సూర్య )**
కేశరాజు పల్లి కి చెందిన మేకల కృష్ణయ్య అంబేద్కర్ ఆశయాల సాధన కోసం 11 రోజుల వినూత్న దీక్ష చేపట్టారు. గత 40 ఏళ్ళు గా అంబేద్కర్ వాదిగా కొనసాగుతున్న ఆయన, రాజ్యాంగ నిర్మాత ఆలోచనలను ఇంటింటికి చేరవేస్తున్నారు. యువత విద్య , విజ్ఞానం ద్వారానే భవిష్యత్తు ను నిర్మించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సామాజిక చైతన్యం కల్పించేందుకు ఆయన చేస్తున్న ఈ ప్రయత్నాన్ని పలువురు అభినందిస్తున్నారు.

## కొండమల్లేపల్లి మండల సర్పంచ్ల ఫోరం ఏకగ్రీవంగా ఎన్నిక

### మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా రమావత్ రాజు నాయక్ ఏకగ్రీవం

**దేవరకొండ ఏప్రిల్ 9 ( వార్త వేదిక సూర్య ):-**



కొండమల్లేపల్లి మండల సర్పంచ్ల ఫోరం ఎన్నికను గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రమావత్ రాజును కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి ప్రతిపాదించగా మిగతా సర్పంచ్లందరూ ఆమోదించారు. గౌరవ అధ్యక్షులుగా రామావత్ తులసి రామ్ నాయక్, ఉపాధ్యక్షులుగా బోయిని శేఖర్, కార్యదర్శిగా లక్ష్మి సర్దార్,కోశాధికారిగా ఇరిగి రామకృష్ణ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండల సర్పంచులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ కి, మండల సర్పంచులకు, అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు

# నకిలీ కరెన్సీ నోట్లతో మోసాలకు పాల్పడుతున్న
# విదేశీ నిందితుడు అరెస్ట్





**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ..**

నల్గొండ టౌన్ ఏప్రిల్ 9 (వార్తా వేదిక సూర్య)

నల్గొండ జిల్లా తిప్పర్తి మండల పరిధిలో నకిలీ □500 రూపాయల నోట్ల ఆకారంలో ఉన్న కాగితాల పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఒక నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.

తిప్పర్తి పోలీసుల దర్యాప్తులో తెలిసిన వివరాల ప్రకారం, నిందితుడు సుమారు రెండు సంవత్సరాల క్రితం పశ్చిమ ఆఫ్రికాలోని మాలి దేశం నుండి భారతదేశానికి వచ్చి, కొంతకాలం బెంగళూరులో నివసిస్తూ ఆఫ్రికన్ పండ్లు మరియు ఇతర వస్తువులు విక్రయిస్తూ జీవనం సాగించాడు. అనంతరం కొంతమంది విదేశీయులతో కలిసి వాట్సాప్ గ్రూప్ ద్వారా పరిచయాలు పెంచుకుని, వీరు జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నకిలీ కరెన్సీ నోట్ల పేరుతో మోసాలకు పాల్పడే కుట్ర పన్నారు. నిందితులు వారి పథకంలో బాగంగా ముందుగా అమాయక వ్యక్తులను వాట్సాప్ ద్వారా సంప్రదించి, ఒక లక్ష రూపాయల అసలు కరెన్సీకి బదులుగా ఐదు లక్షల రూపాయల విలువ గల □500 నోట్లను ఇస్తామని నమ్మబలుకుతారు. బాధితుడు నమ్మకపోతే, నల్లటి రంగు పూసిన 500 రూపాయల నోట్ ప్రత్యేక రసాయనంతో కడిగి నిజమైన నోటుగా మారినట్లు ప్రదర్శన చూపించి మోసం చేస్తారు.

తాజా ఘటన వివరాలు

తేదీ 06-04-2026 న తిప్పర్తి మండలం మల్లేపల్లి వారిగూడెం దాబా వద్ద వంగూరి జానయ్య అనే వ్యక్తిని నిందితుడు మోసం చేసి □1 లక్ష అసలు కరెన్సీ తీసుకుని, □5 లక్షల విలువ గల నోట్ల కట్టగా నమ్మబలికి, పైభాగంలో నాలుగు ఒరిజినల్ □500 నోట్లు చూపించి మిగతా భాగంలో నల్లటి కాగితాలను ఇచ్చాడు.బాధితుడు ఇంటికి వెళ్లి ఆ కట్టను నిందితుడు ఇచ్చిన రసాయనంతో కడిగి చూడగా దానిలో ఎటువంటి మార్పు లేకపోవడం తో తాను మోసపోయినట్లు తెలుసుకున్నాడు.

తరువాత తన స్నేహితుడు నకరెకంటి అంబేద్కర్ ఏ అభిరామ్ సహాయంతో నిందితుడిని మళ్లీ సంప్రదించి, □2 లక్షలు ఇస్తామని చెప్పి □10 లక్షల విలువ గల నోట్లు కావాలని అడిగారు. ఈ క్రమంలో తేదీ 09-04-2026 న మధ్యాహ్నం 12:30 గంటలకు తిప్పర్తి రైల్వే స్టేషన్ వద్దకు వచ్చిన నిందితుడు +శీఱఖ ూశీబఅస్త్రుశ్రీశీ ను బాధితుడు మరియు అతని స్నేహితుడు పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

నిందితుడి వద్ద నుండి క్రింది వస్తువులను స్వాధీనం చేసుకున్న వివరాలు

1).నాలుగు కట్టల బ్లాక్ కలర్ □500 నోట్ల సైజు కాగితాలు.
2).ఒక రసాయన ద్రావణం,పౌడర్.
3).ఒక =వంఎఱ కంపెనీ మొబైల్ ఫోన్.
4).నాలుగు ఒరిజినల్ □500 రూపాయల నోట్లు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ తరహా నకిలీ కరెన్సీ నోట్ల పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా లావాదేవీల గురించి వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని జిల్లా పోలీసులు సూచించారు.

ఈ కేసును త్వరితగతిన ఛేదించినందుకు గాను నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, శాలిగౌరారం సి.ఐ కొండల్ రెడ్డి, తిప్పర్తి ఎస్.ఐ వి. శంకర్ మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.



## నర్రా జీవితం నేటి తరానికి ఆదర్శం

### సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

నాంపల్లి ఏప్రిల్ 09(వార్త వేదిక సూర్య)

నలగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో కామ్రేడ్ నర్రా రాఘవ రెడ్డి గారి 11వ వర్ధంతి సిపిఐ(ఎం) నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ నర్రా రాఘవ రెడ్డి గారి జీవితం నేటి తరానికి ఆదర్శం అని ఆయన కొనియాడారు రాజకీయం అంటే సంపాదన మార్గం కాదు త్యాగంతో కూడిన ప్రజాసేవ అని తన జీవితం తో నిరూపించిన అరుదైన నాయకుడు నర్రా రాఘవ రెడ్డి గారు నీరాడంబరానికి నిజాయితీకి విలువల రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనమని ఆయన అన్నారు నకిరేకల్ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మచ్చలేని మహా మార్సిస్టు యోధుడు నర్రా రాఘవరెడ్డి అని ఆయన తెలియజేశారు ఆయనకి చిన్నతనంలోనే కష్టాలు ఎదురు కావడంతో తల్లిదండ్రులు దూరం కావడంతో చదువు మధ్యలోనే వదిలేసి బొంబాయికి వలస వెళ్లి అక్కడ జౌళి మిల్లులో కార్మికుడిగా పనిచేస్తూ కార్మికుల జీవనాన్ని దగ్గరగా చూసి చదివి పోరాటాలకు గళం విప్పాడని పునాది వేశాడని ఈ సందర్భంగా కొనియాడారు ఊర్లోకి వచ్చి శివనేనిగూడెం సర్పంచ్ గా మొట్టమొదటిగా శ్రీకారం చుట్టి ఎన్నికయ్యాడు ఆ తర్వాత నార్కట్పల్లి సమితి అధ్యక్షుడిగా ఆ తర్వాత నకిరేకల్ ఎమ్మెల్యేగా తన పాటలతో సామెతలతో ఎలాంటి చిక్కు ముళ్ళు ఉన్న సామెతలతో పంచాయతీల పరిష్కరించేవాడని మంచి పేరున్న నాయకుడు నలుగురు తలలో నాలుక లాగా పనిచేసి ఆరుసార్లు ఎమ్మెల్యే అసెంబ్లీ బాట నడిచిన మహోన్నత సిపిఐఎం నాయకుడిగా ఎదిగి వారసత్వాన్ని నిలిపిన గొప్ప నాయకుడని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు నల్లగొండ కి ఎస్ఎల్బీసీ కాల్వ కావాలని నోరు ఎస్ఎస్సి సమస్యని పారదూలాలని గళంబిప్పిన నేతగా నిలిచాడని కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పైన గీత కార్మికుల గీసే వాడికి చెట్టు కావాలని పోరాడిన వ్యక్తి నర్రా అని ఆయన ఆదర్శాలు నేటితరం తీసుకొని నిస్వార్ధంగా రాజకీయాల్లోకి యువత రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు కొమ్ము లక్ష్మయ్య, మాణిక్య రెడ్డి లక్ష్మయ్య, వెంకటయ్య, సైదులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## చలివేద్రం ప్రారంభం

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 9 (వార్తా వేదిక సూర్య )



భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలలో భాగంగా గురువారం శ్రీ సత్యసాయి చలివేద్రం ప్రారంభోత్సవం జరిగినది. ఈ కార్యక్రమానికి నల్లగొండ నగరపాలక 30 వ డివిజన్ కార్పొరేటర్ నవీన్ కుమార్,ఎంఆర్ఎఫ్ టైర్స్ డీలర్ యాదగిరి, ఆపిల్ కంప్యూటర్ అధినేత వెంకట్ రెడ్డి, సత్య సాయి సేవ సమితి నలగొండ. కన్వీనర్ పున్న విశ్వేశ్వర్, సాయి భక్తులు కొరివి తుకారాం, కృష్ణ బాబు, సందీప్ రెడ్డి, కే శ్రీనివాస్, జగదీష్, నరసింహ, బి. శివ కుమార్, బాలరాజు,ఎం. శోభ, ఇడుకుళ్ళ రాజ్యలక్ష్మి, కంచర్ల విజయ రెడ్డి , దేవీ నాగేశ్వరరావు, కవిత, రాజేశ్వరి, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.తదనంతరం బాటచారులకు చల్లటి మంచినీరు తో పాటు మజ్జిగ, మరియు దద్దోజనం పంపిణీ చేయడం జరిగింది. ఈ చలివేంద్రం దాదాపు 20 సంవత్సరాల నుంచి స్వామి వారి అనుగ్రహంతో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

## గేదెను ఢీకొట్టిన పల్నాడు-సింహాద్రి ఎక్స్‌ప్రెస్..

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 9 (వార్తా వేదిక సూర్య )




పల్నాడు-సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌కు పెను ప్రమాదం తప్పింది. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం తిప్పలమ్మ గూడెం వద్ద ఓ గేదెను ఢీకొట్టింది. దీంతో ఆ గేదె సింహాద్రి ఎక్స్‌ప్రెస్ చక్రాల కింద ఇరుక్కుపోయింది. వెంటనే అప్రమత్తమైన లోకోపైలట్ రైలును నిలిపివేశారు.గేదెను ఢీకొన్న తర్వాత పల్నాడు సింహాద్రి ఎక్స్‌ప్రెస్ ఇంజిన్‌లో సమస్యలు తలెత్తాయి. దీంతో పట్టాల మీదనే రైలు నిలిచిపోయింది. ఈ క్రమంలో నల్గొండ-మిర్యాలగూడ మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రమాదంపై లోకోపైలట్ రైల్వే అధికారులకు సమాచారం అందించడంతో ఘటనాస్థలికి చేరుకుని మరమ్మతు పనులు చేపట్టారు. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సన్నాహక సమావేశం

### దేవరకొండలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ నియోజకవర్గ స్థాయి జయంతి ఉత్సవాల సన్నాహక సమావేశం

దేవరకొండ ఏప్రిల్ 9 ( వార్త వేదిక సూర్య ):-

దేవరకొండ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని దేవరకొండ తహసీల్దార్ కార్యాలయంలో ముందస్తు సమీక్షా సమావేశం నిర్వహించారు. 2026 ఏప్రిల్ 14న నిర్వహించబోయే నియోజకవర్గ స్థాయి జయంతి వేడుకల ఏర్పాట్లపై తహసీల్దార్ ( ఎం ఆర్ ఓ ) మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ఈ సమీక్ష జరిగింది. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ కరుణశ్రీ, సీఐ వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ జయంతి వేడుకలను నియోజకవర్గస్థాయిలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపల్ శాఖ పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వివిధ దళిత , ప్రజా సంఘాలు మరియు సంఘాల నాయకులు పాల్గొని వేడుకల నిర్వహణపై పలు సూచనలు చేశారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గ స్థాయిలో ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు నాగరాజు, పుల్యా, పరంజ్యోతి, దిలీప్, పవన్ పాల్గొని విద్యార్థి వసతి గృహాల్లో నిర్వహించబోయే కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సమీక్షా సమావేశంలో బహుజన మేధావి డాక్టర్ యేకుల రాజారావు, దేవయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు యేకుల సురేష్, అంకురి శివ, మద్దిమడుగు భిక్షపతి, కంబాల పల్లి వెంకటయ్య,



ప్రసాద్, ఎర్ర అంజనేలు , పీటర్, లక్ష్మయ్య మరియు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. జయంతి రోజున ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఘనంగా నివాళులర్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంఆర్వో మధుసూదన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు

## అన్నదాతల ముఖాల్లో చిరునవ్వు చూడటమే
## మా ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**నేనావత్ బాలు నాయక్**

దేవరకొండ ఏప్రిల్ 9 ( వార్త వేదిక సూర్య ):-

చింతపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేకుండా వారి గ్రామాల్లోనే కొనుగోలు సౌకర్యం కల్పించాలన్నదే మా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం. రైతులు అష్టకష్టాలు పడి పండించిన ప్రతి గింజకు మద్దతు ధర కల్పించడంతో పాటు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా మేము చర్యలు తీసుకుంటున్నాము. క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తూకం నుంచి నగదు జమ వరకు ప్రతి ప్రక్రియ వేగంగా పూర్తయ్యేలా అధికారులకు సూచించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం మరియు రైతుల సంక్షేమమే ధ్యేయంగా మా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుంది. అన్నదాతల ముఖాల్లో చిరునవ్వు చూడటమే మా అసలైన విజయం. రైతు సోదరులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతరం మార్కెట్ లో ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




## ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడిగా చంద్రమౌళి ఎన్నిక: సిఐటియు ఆధ్వర్యంలో ఘన సత్కారం

నాంపల్లి, ఏప్రిల్ 09 (వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా నాంపల్లి చంద్రమౌళి గారు వరుసగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం నాంపల్లి మండల కేంద్రంలో సిఐటియు (జ×ఖ) మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయనను పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత పాల్గొని మాట్లాడారు. ప్రజానాట్యమండలి ద్వారా నల్లగొండ జిల్లాలో ఎంతో మంది కళాకారులను తయారు చేస్తూ, కార్మికుల మరియు కష్టజీవుల సమస్యలపై పాటలతో ప్రజలను చైతన్యవంతం చేస్తున్న చంద్రమౌళి గారి సేవలు అభినందనీయమని కొనియాడారు. రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం వల్ల ఆయనపై బాధ్యత మరింత పెరిగిందని, నేటి సమాజంలో కులమతాలకు అతీతంగా యువతను ప్రగతి బాటలో నడిపించేలా మరిన్ని ప్రజా ఉద్యమ కళాకారులను తయారు చేయాలని ఆమె ఆకాంక్షించారు.

ఈ సత్కార కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవళి యాదయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు కోరే లలిత, వార్డ్ మెంబర్ కామిశెట్టి నాగరాజు, నున్నగోపుల మల్లేష్, ఏనుగుల నరేష్ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## నోష్ ఫార్మా ల్యాబ్ లోని బ్లాక్ 2 లో రియాక్టర్ వద్ద ఫైర్

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 9 (వార్తా వేదిక సూర్య )



చిట్యాల మండలం పిట్టంపల్లి శివారులోని నోష్ ఫార్మా ల్యాబ్ లోని బ్లాక్ 2 లో రియాక్టర్ వద్ద అగ్నిప్రమాదం జరిగింది. అక్కడ పని చేస్తున్న ఇద్దరు ముషం లక్ష్మణ్ కుమార్(45), మరికంటి వెంకటేశ్వర్లు(35) కార్మికులకు గాయాలయ్యాయి, హుటాహుటిన చౌటుప్పల్ హాస్పిటల్ కి తరలించారు. కార్మికులకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కి తరలించారు.

# నల్గొండ జిల్లాలో పైపుల ద్వారా సహజ వాయువు (పి ఎన్ జి) సరఫరా విస్తరణ పనులను వేగవంతం చేయాలి





నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 9 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ జిల్లాలో పైపుల ద్వారా సహజ వాయువు (పి ఎన్ జి) సరఫరా విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.దీనివల్ల వాణిజ్య ఎల్‌పిజి పై ఆధార పడడాన్ని తగ్గించేందుకు జిల్లా స్థాయిలో గ్యాస్ పంపిణీ విస్తరణ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.గురువారం కలెక్టర్ ఛాంబర్ లో పౌరసరఫరాలు,పరిశ్రమలు పంచాయత్ రాజ్, విద్యుత్ పోలీస్ శాఖల అధికారులతో ఈ విషయంపై సమీక్ష నిర్వహించారు.కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న సంక్షోభం కారణంగా ఇంధన సరఫరాలలో అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో, ముఖ్యంగా వాణిజ్య విభాగంలో ఎల్‌పిజి లభ్యతపై ప్రభావం పడుతున్నందున, పి ఎన్ జి సరఫరాను విస్తరించడం అత్యంత అవసరమని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సి జి డి) నెట్‌వర్క్‌లను వేగంగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీర్ఘకాలికంగా పి ఎన్ జి వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో, రాష్ట్రాలకు వాణిజ్య ఎల్‌పిజి కేటాయింపును 20% నుండి 50% వరకు పెంచే అవకాశం కల్పించబడిందని చెప్పారు.జిల్లాలో పనిచేస్తున్న మెగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా పి ఎన్ జి నెట్‌వర్క్ విస్తరణ పనులు నిర్వహించడం జరుగుతున్నదని, ఈ పనులను వేగవంతం చేయడానికి 24 గంటల పాటు పని చేయడానికి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. అయితే, శబ్ద కాలుష్య నిబంధనలు ,భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ ప్రత్యేక అనుమతి ఈ సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుందని వెల్లడించారు.పైప్లైన్ ద్వారా ఇంటింటికి గ్యాస్ అందివ్వడం తాగునీటి సరఫరా లాగే ఇంటింటికి గ్యాస్ పైప్ లైన్ఇవ్వడం జరుగుతుందన్నారు. అదనంగా, సి జి డి పనులపై ఉన్న కాలానుగుణ ఆంక్షలను సడలించి, పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.పరిశ్రమల శాఖ డైరెక్టర్‌ను రాష్ట్ర నోడల్ అధికారిగా నియమించగా, పౌర సరఫరాల శాఖను పి ఎన్ జి మరియు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల (ఓ ఎం సి ం) మధ్య సమన్వయం కోసం నియమించినట్లు చెప్పారు.వాణిజ్య మరియు పారిశ్రామిక ఎల్ పి జి వినియోగదారులు ముందుగా ఓ ఎం సి ల వద్ద నమోదు చేసుకోవడం, అలాగే సంబంధిత సిటీ గ్యాస్ సంస్థ వద్ద పి ఎన్ జి కోసం దరఖాస్తు చేయడం తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. పి ఎన్ జి కి మారేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటేనే 50% వరకు వాణిజ్య ఎల్ పి జి కేటాయింపుకు అర్హత ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పోలీసు శాఖతో సహా అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో గ్యాస్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేసి, భవిష్యత్తులో ఇంధన కొరత సమస్యలను నివారించడం ఈ చర్యల ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ వంశీకృష్ణ మాట్లాడుతూ, మెగా సిటీ గ్యాస్ ప్రాజెక్టు వలిగొండ నుండి నార్కట్‌పల్లి వరకు విస్తరించి ఉందని తెలిపారు. ప్రతి మూడు కిలోమీటర్లకు ఒక ట్యాంక్ పాయింట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం గ్యాస్ పైప్‌లైన్‌లను ఇంటింటికి అందించే విధంగా వేగంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

నార్కట్‌పల్లి నుండి నల్గొండ వరకు పైప్‌లైన్ ద్వారా 5 గ్రామాలను కలుపుతూ టాప్ అప్ పాయింట్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇంటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరంగా గ్యాస్ అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,ఎ ఎస్పీ రమేష్, పౌరసరపాల శాఖ అధికారి వెంకటేష్ ,పరిశ్రమ శాఖ అధికారి, పంచాయతీరాజ్ అధికారి శేఖర్ రెడ్డి. మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర సంబంధించిన అధికారులు హజారయ్యారు.



## ఎస్సీ సబ్ ప్లాన్ కింద అమలు చేస్తున్న పథకాల వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 9 (వార్తా వేదిక సూర్య )

ఎస్సీ సబ్ ప్లాన్ కింద అమలు చేస్తున్న పథకాల వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 28 లోగా బ్యాంకర్ల సమ్మతి పత్రాలను సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అభ్యర్థుల ఎంపికను మండల వారీ కమిటీలు ఏర్పాటు చేసి నిర్వహించాలని తెలిపారు.అభ్యర్థుల ఎంపికలో ప్రాధాన్యత క్రమాన్ని స్పష్టంగా పాటించాలని , ముందుగా కొత్తగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు, ఆ తర్వాత మహిళలు, దివ్యాంగులు, అమరవీరుల కుటుంబాలు, స్వయం ఉపాధి పొందుతున్న వారికి ఇవ్వాలని ఆదేశించారు. డ్రైవింగ్ లైసెన్స్ అవసరమైన పథకాలలో అభ్యర్థుల లైసెన్స్‌లు ఒరిజినల్ కాదా అన్నది తప్పనిసరిగా ధృవీకరించాలని , మండల స్థాయిలో డిఆర్డిఏ సిబ్బంది మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయించి, పథకాల అమలులో చురుకుదనం తీసుకురావాలని సూచించారు.ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం అన్ని చర్యలను కచ్చితంగా అనుసరిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు వేగంగా ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశానికి స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి,ఎస్సీ కార్పొరేషన్ డి డి శశికళ, లీడ్ బ్యాంక్ అధికారి శ్రామిక్,బ్యాంక్ అధికారులు,కార్పొరేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పట్టణ ఫోటోగ్రాఫర్ నామ రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 9 (వార్తా వేదిక సూర్య )



ఫోటోగ్రాఫర్ నామ రమేష్ కుటుంబ సభ్యులకు, నల్లగొండ పట్టణ అసోసియేషన్ గౌరవ సభ్యులచే, వసూలు చేసిన ఆర్థిక సహాయాన్ని, 47,916 రూపాయలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కంభంపాటి రవి మాట్లాడుతూ.. గత రెండు నెలల క్రితం అనారోగ్యంతో ఆర్థిక సమస్యలతో బాధపడుతూ మరణించిన పట్టణ శాశ్వత సభ్యుడు నామా రమేష్ కుటుంబానికి పట్టణ అసోసియేషన్ అన్నివేళలో, అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంభంపాటి రవి ,ప్రధాన కార్యదర్శి దాసపత్రి జనార్ధన్, కోశాధికారి పెరిక నాగరాజు,రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షులు గంధం రూపేంద్ర కుమార్ ,సంయుక్త కార్యదర్శి సామల వెంకటేశ్వర్లు.పట్టణ గౌరవ సలహాదారులు సామనబోయిన రాము, పట్టణ ఉపాధ్యక్షులు పల్లా వెంకటరెడ్డి, కార్యవర్గ సభ్యుడు కలగొని అనిల్ కుమార్ మరియు నూకల శంకర్, దిలీప్ కుమార్, తిరుమల శంకర్ ,యశమల నగేష్ తదితరులు పాల్గొన్నారు. సోదరుడు నామా రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన గౌరవ సభ్యులందరికీ,ఈ సందర్భంగా పట్టణ అసోసియేషన్ ద్వారా ధన్యవాదాలు తెలియజేయుచున్నాము.




## నేత్రదానం - మహా పుణ్యదానం

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 9 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ పట్టణం రవీంద్రనగర్ ప్రాంతానికి చెందిన 78 సం. వయస్సు గల శ్రీమతి ఉల్లి సైదమ్మ గురువారం మ 3.15గం లకు స్వర్గస్తులు కాగా, వీరి కుటుంబ మిత్రులు లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ డైమండ్ క్లబ్ సభ్యులు మురారిశెట్టి నవీన్, వీరి కుటుంబ సభ్యులైన భర్త ఉల్లి అప్పారావు,కుమారులు ప్రసాదరావు, ప్రకాశరావు, రాజశేఖర్, తమ్ముడు రాజారావు బంధుమిత్రులను సంప్రదించి నేత్రదాన ప్రాముఖ్యతను తెలియజేయగా వీరి అంగీకారంతో సా. 6.15గం లకు నేత్రదానం ద్వారా కార్నియా అను కంటిపొరలను దానం చేశారు. మురారిశెట్టి నవీన్ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఐ డొనేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడంతో నల్గొండ పట్టణంలో నేత్రదానంపై అవగాహన పెరిగినదని, దీనికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులు మరియు లయన్స్ క్లబ్ సభ్యుల సహకారం తోడవడంతో ఇప్పటివరకు 356 నేత్రదానాలు జరిగాయని తెలిపారు. ప్రతి ఒక్క మరణం ఆ కుటుంబంలో ఎంతో విషాదాన్ని నింపుతుందని, ఎంతో మానసిక వేదన ఉన్న సమయంలో కూడా అందరూ ముందుకు వచ్చి, తమ ఆప్తులు స్వర్గస్తులైనప్పుడు నేత్రదానాలు చేయిస్తున్నారని వీరందరికీ తమ కృతజ్ఞతలు తెలుపుతున్నామని కొనియాడారు. ఐ డొనేషన్ సెంటర్ మేనేజర్ డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ, ప్రతి నేత్రదానం ఇద్దరు కార్నియల్ అంధులకు కంటిచూపును ప్రసాదిస్తుందని, మరణానంతరం 6 నుండి 8 గంటలలోగా నేత్రదానం చేయించాలని ఒకవేళ పార్థివదేహాన్ని ఫ్రీజర్ బాక్స్ లో ఉంచినట్లయితే 15 గంటలలోగా నేత్రదానం చేయించాలని తెలిపారు. నేత్రదానానికి అన్ని వయసులవారు అర్హులేనని, బీపీ షుగర్ మొదలగు సమస్యలతో ఉన్నవారు, కళ్ళద్దాలు పెట్టుకున్న వారు, కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారు కూడా నేత్రదానం చేయవచ్చని తెలిపారు. తమ వారిని కోల్పోయిన దుఃఖాన్ని దాటి, “మన బాధ ఇంకొకరికి వెలుగుగా మారాలి” అనే మహత్తర ఆలోచనతో ముందుకొచ్చిన వీరి కుటుంబ సభ్యుల నిర్ణయం ఈ సమాజానికి ఒక గొప్ప ఆదర్శం అని ఈ నేత్రదానం ద్వారా ఇప్పటికే చీకటిలో జీవిస్తున్న ఇద్దరు కార్నియల్ అంధుల జీవితాల్లో వెలుగు నింపబడనుంది, అది కేవలం చూపు మాత్రమే కాదు అని ఆశ, ఆత్మవిశ్వాసం, కొత్త జీవితం అని, నేత్రదానంపై మరింత సమాచారం కొరకు తమ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల ను 9948143299 నెంబర్ వద్ద సంప్రదించాలని ట్రస్ట్ చైర్మన్ లయన్ కెవి ప్రసాద్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మరమ్మతు పనులను పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

### పాఠశాలల్లో సివిల్ పనులు, మరమ్మతుల పై సంబంధిత అధికారుల తో జిల్లా కలెక్టర్ సమీక్ష

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 9 (వార్తా వేదిక సూర్య )

వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మరమ్మతు పనులను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.గురువారం ఆయన తన ఛాంబర్లో పాఠశాలల్లో సివిల్ పనులు, మరమ్మతులు పై సమీక్షించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సివిల్ పనులతో పాటు, డ్రైనేజీ, కిచెన్, మూత్రశాలలు, బాత్రూమ్‌ల మరమ్మతులు, తాగునీటి సదుపాయం, కాంపౌండ్ వాల్ నిర్మాణం, సీసీ రోడ్లు, ఆర్‌ఓ ప్లాంట్లు, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, కంప్యూటర్ల వంటి అన్ని అవసరాలను గుర్తించి పనులు చేపట్టాలని చెప్పారు.ఈ పనులను వివిధ కంపెనీల సహకారంతో సీఎస్ఆర్ నిధుల ద్వారా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, అంశాల వారీగా ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని చెప్పారు. చిన్నపాటి మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని, పెద్ద పనులకు సంబంధించి అంచనాలు సిద్ధం చేసి సంబంధిత శాఖల ద్వారా అమలు చేయాలని ఆదేశించారు.

మైనారిటీ హాస్టళ్లు, పీఆర్ విభాగానికి చెందిన భవనాలు, పాఠశాలల్లో డోర్లు, ఫ్లోరింగ్, , డ్యూయల్ డెస్క్ బెంచీలు వంటి సదుపాయాలను మరమ్మతు చేయాలని తెలిపారు.అదేవిధంగా మెడికల్ కాలేజీ, జనరల్ హాస్పిటల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేయని ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లకు వెంటనే మరమ్మతు చేయాలని, అవసరమైన చోట సోలార్ హీటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, హాస్టళ్లు, ఆరోగ్య సంస్థల్లో ఉన్న మరమ్మతు పనులను రెండు నెలల్లోపు పూర్తి చేసి, వచ్చే అకాడమిక్ సంవత్సరం నాటికి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి,డీఈఓ బిక్షపతి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి విజయిన్దెర్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, పరిశ్రమల మేనేజర్ సతీష్ , శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ (సురక్షితంగా చేరుకోండి) వారోత్సవాన్ని విజయవంతం చేయాలి



### జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్

### డ్రైవర్లతో పాటు, ప్రజలకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పిస్తాం

### జిల్లాలో 2024 సంవత్సరంలో 58 బ్లాక్ స్పాట్ లను గుర్తించగా ప్రస్తుతం అవి 30 కి తగ్గాయి

### జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్

### “అరైవ్ అలైవ్” కార్యక్రమం అమలు పై వీడియో కాన్ఫరెన్స్

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 9 (వార్తా వేదిక సూర్య )

ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా వచ్చే సోమవారం (13 వ తేదీ) నుండి వారం రోజులపాటు అరైవ్ అలైవ్ వారోత్సవాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ తెలిపారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా “అరైవ్ అలైవ్” కార్యక్రమం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గురువారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఇదే అంశంపై సమీక్షిస్తూ, ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 వ తేది నుండి నిర్వహించే అరైవ్ అలైవ్ వారోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. 13 న గ్రామ సభలు నిర్వహించి రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని , తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని ,వారం రోజులపాటు, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కలిగేలా విద్యార్థులచే ర్యాలీలు నిర్వహించాలని, అలాగే మండల స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలనిచెప్పారు. వాహన చోదకులకు కంటి పరీక్షలు నిర్వహించాలని ,అన్ని కార్యక్రమాలలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని చెప్పారు.అన్ని గ్రామాలలో రహదారి భద్రత కమిటీలు వేయడం జరిగిందని, అలాగే మున్సిపాలిటీలు ,నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో సైతం కమిటీలు వేయయడం జరిగిందని,జిల్లాలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. డ్రైవర్లతో పాటు, ప్రజలకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లాలో 2024 సంవత్సరంలో 58 బ్లాక్ స్పాట్ లను గుర్తించగా ప్రస్తుతం అవి 30 కి తగ్గాయని , స్కూల్ పిల్లలకు ప్రార్థన సమయంలో రోడ్డు సేఫ్టీ పై అవగాహన కల్పించామని చెప్పారు.అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించవలసిన అవసరం ఉందన్నారు.డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి , రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి , ఇతర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## వెలిమినేడు లో అమరజీవి నర్రా రాఘవరెడ్డి 11 వ వర్ధంతి



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 9 (వార్తా వేదిక సూర్య )

వెలిమినేడు లో అమరజీవి నర్రా రాఘవరెడ్డి 11 వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మండల మాజీ కార్యదర్శి అరూరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. ఫ్లోరైడ్ విముక్తి పోరాటంలో మరియు ఎస్ఎల్బీసీ సొరంగంకై సాగిన పోరాటంలో నర్రా రాఘవ రెడ్డి గారు ప్రముఖులని అన్నారు. చట్టసభలలో ఇప్పుడు జరుగుతున్న చర్చలు లాగా ఆరోజు లో లేవని అన్నారు.నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ విముక్తి చేయాలనే తపనతోనే ఎస్ఎల్బీసీ సొరంగం అయితే ఆలస్యం అవుతుందని నార్ల తాతారావు వెంటబెట్టుకుని నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు దగ్గరికి తీసుకెళ్లి లిఫ్ట్ ద్వారా పూర్తి చేయాలని సూచించారు అందుకు అనుగుణంగానే నేటి ఎస్ఎల్బీసీ లిఫ్ట్ స్కీమ్ అని చెప్పారు. ఏ విషయాన్నైనా కులంకూషంగా చర్చించి పరిష్కరించే వారిని చెప్పారు.

ప్రజా ప్రతినిధి అంటే నర్రా రాఘవరెడ్డి లాగా నిబద్ధత కలిగి ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, మాటలు చెప్పకుండా కాలయాపన చేయకుండా ప్రజలకు పనిచేసే విధంగా ఉండాలని అన్నారు. తన జీవితమంతా పోరాటాలతో సమస్యలతో కూడుకున్నప్పటికీ వడిదొడ్కు లేకుండా నమ్ముకున్న ఆశయం కోసం తుద కంట వరకు నిలబడ్డారని చెప్పారు. ఆయన అధికారులతో చర్చించేటప్పుడు తెలుగు భాషలోనే మాట్లాడేవారని, అధికారులతో కూడా మాతృభాషలోనే ప్రజలకు సమాధానం చెప్పాలని చెప్పే వారని చెప్పారు. నకిరేకల్ నియోజకవర్గంలో ప్రతి పెద్ద ఊర్లో హైస్కూలు నిర్మాణం చేయించారని, మంచినీటి సమస్య,విద్యుత్ సమస్యలు లేకుండా చూశారని చెప్పారు. ఆరోగ్య సమస్యలతో నాయకత్వం గాని, ప్రజలు అనారోగ్యానికి గురి అయినప్పుడు స్వయంగా వెంటబెట్టుకొని వైద్యం చేయించే వారిని గుర్తు చేశారు. ప్రజా సమస్యలను తన సమస్యగా అనుకొని వారి సమస్యను వెంటనే పరిష్కరించిన మహనీయుడు నర్రా రాఘవరెడ్డి గారని అన్నారు.నకిరేకల్ ఆరుసార్లు ఎమ్మెల్యే గా నియోజకవర్గం అభివృద్ధి చేసారన్నారు.

ఈ వర్ధంతి కార్యక్రమం లో సిపిఎం మండల కమిటీ సభ్యులు పంది నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు నేలికంటి నర్సింహా శాఖ కార్యదర్శులు అరూరి దుర్గయ్య, సూరకంటి మోహన్ రెడ్డి, అరూరి శంబయ్య, ఆడెపు రమేష్, మామిడి రాములు బొంగు లక్ష్మి నరసింహ స్వామి,కందటి యాదిరెడ్డి గోలి నరసింహ, వట్టిపల్లి యాదయ్య, ఎంపాల లచి రెడ్డి, బొంగు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తండా గిరిజనులపై వ్యాఖ్యలు... గౌతమ్‌కు 24 గంటల అల్టిమేటం



**మహేశ్వరం ఏప్రిల్ 9 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండలం పెద్దమ్మ తండా గ్రామం వాసి, బిజెపి మండల ఉపాధ్యక్షుడు నేనావాత్ రూప్సింగ్ పై గ్రీన్ హోమ్ సంస్థ ప్రతినిధిగా చెప్పుకుంటున్న గౌతమ్ చేసిన ఆరోపణలను గిరిజనులు తీవ్రంగా ఖండించారు. డబ్బు కోసం కక్కుర్తి పడుతున్నారంటూ గిరిజనులను అవమానపరిచేలా వార్తలు రాయించడం అన్యాయమని మండిపడ్డారు.గౌతమ్ వద్ద నిజంగా ఆధారాలు ఉంటే పెద్దమ్మ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్లు 170, 172, 173, 174, 191, 195, 196, 197, 198, 200, 134, 135లకు సంబంధించిన గ్రీన్ హోమ్ వెంచర్ 10% ల్యాండ్ (జీపి లేఔట్ ) ఇప్పటివరకు గ్రామ పంచాయతీకి ఎంత రిజిస్ట్రేషన్ చేశారో ఆధారాలతో నిరూపించాలని సవాల్ విసిరారు.ఈ నేపథ్యంలో గౌతమ్ వచ్చే 24 గంటల్లో గ్రామ పంచాయతీకి హాజరై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు గిరిజనులను అవమానపరిచినందుకు సెంట్రల్ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఆధారాలు లేకుండా తప్పుడు ప్రచారాలు చేస్తే చట్టపరమైన పరిణామాలు తప్పవని స్పష్టం చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**మోత్కూరు, ఏప్రిల్ 09 (వార్త వేదిక సూర్య):** మున్సిపల్ పరిధిలోని 6 వార్డు ఇందిరానగర్ కాలనీ చెందిన దాసరి కుమార్ గురువారం ఆకాల మృతి చెందారు. ఆయన ఆకాల మృతి పట్ల మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య సంతాపం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం కుమార్ కుటుంబ సభ్యులకు పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## పనకబండలో ఐకెపి సెంటర్ ఏర్పాటు చేయాలని వినతి



**మోత్కూరు, ఏప్రిల్ 09 (వార్త వేదిక సూర్య );** మండలంలోని పనకబండలో ఐకెపి సెంటర్ ఏర్పాటు చేయాలని ఆ గ్రామ సర్పంచ్ లోతుకుంట రేణుక అనిల్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఈ మేరకు మోత్కూరు కు వచ్చిన పంచాయతీరాజ్ డిఆర్డిఏ నాగిరెడ్డికి ఆమె వినతి పత్రాన్ని అదేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన రైతులు పండించిన తమ ధాన్యాన్ని అమ్ముకోవాలంటే ముశిపట్ల, మోత్కూరు కువల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని డి.ఆర్. డి. ఎ.ను ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాధారపు మల్లేశం, వార్డు సభ్యులు బోటిక ధనంజయ, పైళ్ళ మహాలక్ష్మి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు 16 వరకు పొడిగింపు

**మోత్కూరు, ఏప్రిల్ 09 (వార్త వేదిక సూర్య ):** షెడ్యూల్ కులాలకు 2005బిబి2026 2 పాడి గేదెలు పథకానికి సంబంధించిన దరఖాస్తు నమోదు గడువును ఈ నెల 16 వరకు పొడిగించినట్లు ఎంపీడీవో బాలాజీ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకానికి అర్హులైన లబ్ధిదారులు ఆన్ లైన్ ద్వారా అప్లై చేసుకోని ఆ దరఖాస్తుల జిరాక్స్ పత్రాలను తమ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

## వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

▸▸ ప్రజా బాటలో విద్యుత్ అధికారులను ఆదేశించిన విద్యుత్ శాఖ జగిత్యాల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.సుదర్శనం




**కోరుట్ల ఏప్రిల్ 09: (వార్త వేదిక సూర్య) :** వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను జగిత్యాల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.సుదర్శనం ఆదేశించారు. విద్యుత్ శాఖ జగిత్యాల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.సుదర్శనం ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో విద్యుత్ ప్రజాబాట నిర్వహించారు.వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ నియంత్రికలకు అమర్చిన స్మార్ట్ మీటర్ల తనిఖీ చేసి పని తీరు పర్యవేక్షించారు. ఈ స్మార్ట్ మీటర్లు నిరంతర విద్యుత్ సరఫరా కు దోహద పడతాయాని తెలిపారు. కోరుట్ల పట్టణంలో 160 కేవీఏ, ఆపై సామర్థ్యం గల నియంత్రి కలకు ముందుగా అమర్చుతున్నట్లుగా తెలిపారు.త్వరలో పనిని పూర్తి చేయించి విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా చేసేశీదుకు కృషి చేస్తామని అన్నారు. విద్యుత్ సిబ్బంది కి విద్యుత్ లైన్లో పనిచేసేప్పుడు తగిన జాగ్రత్తలు, అవసరమైన రక్షణ పరికలను తీసుకొని విద్యుత్ ఆక్సిడెంట్లను నివారించాలని సూచి ంచారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఇ మధుసూదన్ , జగిత్యాల డిఇ టెక్నికల్ గంగారాం, కోరుట్ల ఏడిఇ భూమేశ్వర్, కోరుట్ల ఏ ఇ శ్యామ్, ఏ ఇ టెక్నికల్ జగిత్యాల, కోరుట్ల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్ర రాజేశ్వరరావు ఆశయాలే మార్గదర్శి

▸▸ మోటకొండూరులో సీపీఐ ఆధ్వర్యంలో 33వ వర్ధంతి



**మోటకొండూరు, ఏప్రిల్ 9 (వార్త వేదిక సూర్య):** మోటకొండూరు మండల కేంద్రం కామ్రేడ్ రెడ్డిగట్టి శేషయ్య నగర్ లో భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో మహోన్నతమైన నాయకుడు, కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 33 వర్ధంతి సభ తెలంగాణ నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం మాట్లాడుతూ సమాజంలో సమానత్వం న్యాయం స్థాపించాలని గొప్ప లక్ష్యంతో ఆయన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేసిన మహా నాయకుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు అని వారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీలో కీలక నాయకుడిగా ఎదిగి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారనీ, కారల్ మార్క్స్, లెనిన్ సిద్ధాంతాలు నమ్మి వారు స్వాతంత్ర ఉద్యమంలో,రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విద్యార్థి దశలోనే సమాజ మార్పు కోసం పోరాటాలు చేయాలని కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని కార్మిక రైతుల సమస్యలను దగ్గరగా ఉండి అధ్యయనం చేసి వారి హక్కుల కోసం పోరాడరని,వారు ప్రజలపై అపారమైనటువంటి ప్రేమ ఉన్న నాయకుడని ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యమని నమ్మిన నాయకుడని ,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆయన పోషించిన పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. నైజాం పాలనలో రైతులు ఎదుర్కొన్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించి,భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటాలు ఉద్యమాలు చేసి భారత కమ్యూనిస్టు పార్టీని దేశవ్యాప్తంగా విస్తరణకు ఎంతో కృషి చేశారని, పార్టీ కష్ట కాలాలలో కూడా పార్టీని సమర్థవంతంగా నడిపించిన నాయకుడని సమాజంలో ఆర్థిక అసమానతను తొలగించి సమాన అవకాశాలు కల్పించాలని ,కార్మిక వర్గం శక్తివంతమైతేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన బలంగా నమ్మేవారని, నమ్మిన సిద్ధాంతం కోసం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎర్రజెండా నాయకత్వంలో బ్రతికున్నంత కాలం పోరాటాలు చేసిన పోరాట యోధుడు ఆయన అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహయ కార్యదర్శి ఆలేటి బాలరాజు ,పట్టణ సహాయ కార్యదర్శిలు బీరకాయల మధు,జీవిలికపల్లి పాండు, మండల కార్యవర్గ సభ్యులు బీరకాయల మల్లేష్,నాయకులు జీవిలకపల్లి నాగరాజు ,నల్లమ సంజయ్య, పేరపోయిన రాజయ్య, వంగపల్లి స్వామి, వంగపల్లి జాంగిర్, ఎత్తరి యాదగిరి ,జనగాం రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 9 ( వార్త వేదిక సూర్య ) :** చంద్ర రాజేశ్వరరావు 32వ వర్ధంతి పురస్కరించుకొని గురువారం రోజున సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ పోరాటాల యోధుడు చంద్ర రాజేశ్వరరావు ( సి ఆర్ ) అని అన్నారు. విద్యార్థి దశ నుండే ప్రజలకు స్వేచ్ఛ,స్వతంత్రం ఉండాలని సమానత్వం, న్యాయం కోసం అనునిత్యం ఆయన పోరాటాలు నిర్వహించాడ ని అన్నారు. భారతదేశ స్వతంత్రం కోసం ,పేద ప్రజల కోసం తన జీవితాంతం పోరాటం చేసి, తన యావదాస్తిని పేద ప్రజలకు పంచిన మహోన్నతమైన నాయకుడు సి ఆర్ అని అన్నారు. సుదీర్ఘకాలం 1964 నుంచి 1990 వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేశారని, ఆయన పని చేస్తున్న సందర్భంలో అనేక భూ పోరాటాలు నిర్వహించి పేద ప్రజలకు భూమిని పంపిణీ చేయించాడని, ముఖ్యంగా,శ్రామిక వర్గానికి రావాల్సిన హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించి కార్మిక చట్టాలు తేవడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. అలాంటి గొప్ప నాయకుని ఆశయ సాధన కోసం మనమంతా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి కల్లపల్లి మహేందర్, సిపిఐ మున్సిపల్ శాఖ కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్ బబ్బూరి శ్రీధర్, మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన పెంటయ్య, పట్టణ సహాయ కార్యదర్శి పేరబోయిన బంగారి, కార్యవర్గ సభ్యులు కోకల రవీందర్, గుండు వెంకటేష్ ,మాటూరీ మల్లయ్య, నాయకులు ఆర్ విజయలక్ష్మి, కంబాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్ర రాజేశ్వరరావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

▸▸ సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి



**మోత్కూరు, ఏప్రిల్ 09 (వార్తా వేదిక సూర్య);** పేదల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేసిన పోరాటయోధుడు చంద్ర రాజేశ్వరరావు అని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి దివంగత చంద రాజేశ్వరరావు 33 వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో సిపిఐ కార్యాలయం(కే ఆర్ ) భవన్ లో సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిలబడి సమాజంలో సమానత్వం న్యాయం స్థాపించాలని గొప్ప లక్ష్యంతో అనేక పోరాటాలు చేసిన పోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావు ఆయన సేవలను కొనియాడారు 1914లో కృష్ణాజిల్లాలో జూన్ 6న జన్మించి చిన్ననాటి నుండి పేద ప్రజల పక్షాన పేదల జరుగుతున్న అన్యాయాలపై అనేక పోరాటాలు నిర్వహించి సమానత్వం కావాలని సిపిఐ నాయకత్వంలో అనేక పోరాటాలు చేశారన్నారు.

రాజేశ్వరరావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ పట్టణ బోయిని ఉప్పలయ్య, గీతా పని వారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య ప్రజానాట్యమండలి మోత్కూరు మండలం అధ్యక్షులు గొలుసుల యాదగిరి బీసీ సంఘం మండల కార్యదర్శి పెండ వెంకటేశ్వర్లు తాడూరు లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ప్రత్యేక సంక్షేమ శాఖను కొనసాగించాలి

\- ఎన్ పి.ఆర్.డి. జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్



**మోత్కూరు, ఏప్రిల్ 09 (వార్తా వేదిక సూర్య ):** గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలలో భాగంగా వికలాంగుల సంక్షేమ శాఖ నుండి వేరు చేసి ప్రత్యేక శాఖ కొనసాగిస్తామని హామీని తక్షణమే అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి. ఆర్ డి.జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆ సంఘం పట్టణ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు పెండింగ్ లో ఉన్న పెన్షన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. వికలాంగులకు పరికరాలు ఇస్తామని ఇప్పటికే మూడు ద దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ నేటికీ ఏ ఒక్కరి కూడా అందలేదని, ఇదేం మిటి ప్రశ్నిస్తే బడ్జెట్ లో నిధులు లేవని అనడం దారుణన్నారు. ఎన్నికల ముందు వికలాంగులకు 4000 రూపాయల నుంచి 6000 వేల రూపాయల వరకు పెన్షన్ ఇస్తామని హామీని ప్రభుత్వం ఏర్పడి 27 నెలలు కావొస్తున్న నేటికీ ఆ పెన్షన్ జాడ పత్తా లేదన్నారు. వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం,35 కిలోల అంత్యోదయ రేషన్ కార్డు బియ్యం,వికలాంగులకు నామినేటెడ్ పోస్టులలో అవకాశం కల్పించాలని ఉపేందర్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎన్.పిఆర్.డి డివిజన్ ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి, మండల అధ్యక్షులు ఎర్రబెల్లి నాగేష్,పట్టణ అధ్యక్షులు గౌలికార్ రాజు,మున్సిపాలిటీ అధ్యక్షులు గుండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బోయపల్లి యాదగిరి, స్థానిక నాయకులు వెంకటేష్ యాదగిరి రమేష్ బిక్షం ఎం.డి.జమాల్, ఎస్కే కాశీం మహిళ మండల కన్వీనర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

## బృందావన్ కాల్వను శుద్ధిచేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి

\- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి

**మోత్కూరు, ఏప్రిల్ 09 (వార్తా వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఇండ్ల మధ్యనే బృందావన్ కాల్వ చెత్త చేదారంతో దుర్వాసనతో ప్రజలు అనారోగ్యం పాలవు తున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి అన్నారు. సిపిఎం జిల్లా కమిటీ పిలుపు మేరకు గురువారం ప్రజా సమస్యలపై పోరుయాత్రలో భాగంగా స్థానిక బృందావన్ కాల్వను పార్టీ నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఇండ్ల మధ్యన దాదాపు అరకిలోమీటర్ పొడువునా కాల్వలో చెత్త చేదారం చేరి,దుర్వాసనతో చుట్టుప్రక్కల





ప్రజల త్రీవఅనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మురికినీరు పక్కనే ఉన్న చెరువులోకి వెళ్లి ఆ నీరుకూడా కలుషితం అవుతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి బృందావన్ కాల్వలో చెత్తను తొలగించి శుభ్రం చేయాలన్నారు.ఈ బృందావన్, కాల్వ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి ప్రజలు అనారోగ్యం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు,పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, గుండు లక్ష్మి,మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహ్మ, బొమ్మగాని చంద్రమ్మ,ఎండీ ఇబ్రహీం, అన్నందాసు సావిత్రి ,ఎం.డీ షాభేర, షాకీర్ పోతరబోయిన సత్తమ్మ,పక్కీరు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 314
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
శుక్రవారం,
ఏప్రిల్ 10, 2026

## మాన్‌సాన్‌పల్లి గ్రామానికి హైమాక్స్ లైట్లు



**మహేశ్వరం ఏప్రిల్ 9 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం: మండలం మాన్‌సాన్‌పల్లి గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో అడుగు పడింది. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కిచన్న గారి లక్ష్మారెడ్డి, ఆర్థిక సహకారంతో గ్రామానికి రెండు హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. ఒక లైట్‌ను ప్రధాన రహదారి వద్ద, మరొకటిని ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో రాత్రివేళల్లో గ్రామ ప్రజలకు సౌకర్యం కలగడంతో పాటు భద్రత కూడా మెరుగుపడనుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు , 9వ వార్డు సభ్యుడు ఏర్పుల శ్రీశైలం, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కిచన్నగారి లక్ష్మారెడ్డి,కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రెండో రోజుకు చేరుకున్న విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

**- భారీగా హాజరైన విద్యుత్ ఉద్యోగులు**




**సంగారెడ్డి, ఏప్రిల్ 9 (వార్తా వేదిక సూర్య ) :** విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రెండవ రోజు గురువారం నిరవధిక సమ్మె నిర్వహించారు. ఉద్యోగ భద్రత, జీతాల పెంపు,రెగ్యులేషన్ డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా తమ న్యాయమైన కోరికలు తీర్చాలని జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. భారీ సంఖ్యలో విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు. సంగారెడ్డి డివిజన్ సర్కిల్ కార్యాలయంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

## ఆత్మకూరులో జయశంకర్ బడి బాట




**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 09, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొ. జయశంకర్ బడి బాట కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు, నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి చదివించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాలు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజన,ఇతర సదుపాయాలు విద్యార్థులకు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కే. మహాదేవ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్ గ్రామ కార్యదర్శి శేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కోరే బిక్షపతి, బిల్ కలెక్టర్ సుదర్శన్ కారోబార్ కిష్టయ్య,మల్గా క్రాంతి గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారస్తుల జోలికి వెళ్లవద్దు

**▸▸ టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



**సంగారెడ్డి, ఏప్రిల్ 09, (వార్త వేదిక సూర్య):** పట్టణంలోని రోడ్ల పక్కన చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్న పేదల జోలికి ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం వెళ్లవద్దని టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కోరారు. రోడ్డు పక్కన జీవనోపాధి కోసం వివిధ చిరు వ్యాపార సముదాయాలు నిర్వహించుకుంటూ బతుకుతున్న వారిని నిబంధనల పేరిట ఇబ్బందులకు గురి చేయవద్దని ఒకవేళ ఏమైనా చర్యలు తీసుకోవాల్సి వస్తే తన దృష్టికి తీసుకురావాలని జగ్గారెడ్డి అధికారులను విజ్ఞప్తి చేశారు.




# రైతులకు ఇబ్బందులు లేకుండా వెంటనే ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలి

**▸▸ ఎమ్మెల్యే సామేల్**





**మోత్కూరు, ఏప్రిల్ 09 (వార్త వేదిక సూర్య):** రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ మార్కెట్ లోకి రైతులు తీసుక వచ్చిన ధాన్యాన్ని వెను వెంటనే మిల్లర్లకు తరలించాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ వెంకారెడ్డి కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సామేల్ మాట్లాడుతూ ధాన్యాన్ని మార్కెట్ లో తూకం వేసిన తర్వాత మిల్లర్ల దగ్గరికి వెళ్లేసరికి తేడా కనిపిస్తోంధన్నారు. అటువంటి తేడాలు రాకుండా రైతులకు ఇబ్బందులను కలిగించకుండా తక్షణమే చర్యలు మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని జెసికి ఎమ్మెల్యే సూచించారు.పిఎసిఎస్ ఐకెపి సెంటర్లలో వచ్చిన ధాన్యాన్ని లారీ లారీల కొరత లేకుండా చూడాలని, ఈ కొనుగోళ్లను నెల రోజులల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. క్వింటా వరి ధాన్యానికి 2389 మద్దతు ధర రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని, రైతు సంక్షేమ కోసమే ప్రభుత్వం పని చేస్తుంద న్నారు. దేశంలో ఎక్కలేని విధంగా ఉచిత సన్న బియ్యం,200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్ లతో అందించటంతోపాటు ఎక్కడ రాజీ పడకుండా 97% పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్, సివిల్ సప్లై జిల్లా అధికారిణి రోజా రమణి, డిఎం.హరికృష్ణ డి సి ఓ మురళి రమణ డిఆర్డిఏ పిడి నాగిరెడ్డి తహశీల్దార్ పి.జ్యోతి,ఎంపీడీవో బాలాజీ నాయక్, మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ పిఎసిఎస్.సంఘం కార్యదర్శి వరలక్ష్మి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డంస్వప్న సోమ నర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న పిఎసిఎస్ మాజీ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మహ్మద్ సమీర్, పోచం జగన్, కౌన్సిలర్లు కురిమిళ్ళ ప్రమీల,కారుపోతుల వెంకన్న, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, డిసిసి కార్యదర్శి అవిశెట్టి అవిలిమల్లు, స్థానిక కాంగ్రెస్ నాయకులు బద్దం నాగార్జున రెడ్డి,మందుల సురేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు. పాటిమట్ల ఐకెపి సెంటర్ లో....... మండలంలోని పాటిమట్ల గ్రామంలో ఐకెపి సెంటర్ లో సెంటర్ లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మందల సామేల్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలనే ధాన్యాన్ని రైతులు విక్రయించాలని, దళారును నమ్మి మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకారెడ్డి , సివిల్ సప్లై జిల్లా అధికారిణి రోజా రమణి, డిఎం హరికృష్ణ, డి సి ఓ మురళి రమణ, డిఆర్డిఏ నాగిరెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్,తహశీల్దార్ జ్యోతి,ఎంపీడీవో బాలాజీ నాయక్, ఏసిఎస్ మాజీ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు ఏపిఎం ఫక్కీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి సన్నిధిలో దేవాదాయ కమిషనర్ హనుమంతరావు





**యాదగిరిగుట్ట ఏప్రిల్ 9 ( వార్త వేదిక సూర్య ) :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని గురువారం తెలంగాణ దేవాదాయ కమిషనర్ ఐఏఎస్ హనుమంతరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో స్వయంభు నారసింహుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానాలయ ముఖ మంటపంలో ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు స్థానాచార్యులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్ర చార్యులు ఆధ్వర్యంలో వేద ఆశీర్వచనం చేయగా ఆలయ చైర్మన్ నరసింహమూర్తి స్వామివారి లడ్డు ప్రసాదం అందజేశారు. వీరి వెంట ఉప ప్రధాన అర్చకులు మాధవాచార్యులు, సిద్ధార్థాచార్యులు, డీఈవో నవీన్ కుమార్, ఏ ఈ ఓలు శంకర్ నాయక్, మహేష్ కుమార్, సూపరిండెంట్లు సురేందర్ రెడ్డి , రాజన్ బాబు, ఎస్పీఎఫ్ ఆర్ఐ శేషగిరిరావు, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది నందు నాయక్, అనిల్ ఆలయ ఇంచార్జ్ అర్జున్ తదితరులు ఉన్నారు.

# పెద్దబావిలో బిర్లా ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం

**- వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేసిన ఎమ్మెల్యే కృతజ్ఞతలు**

**- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలలో అభివృద్ధి సాధ్యం**

**- మండల సేవాదళ్ అధ్యక్షులు జల్తార్ రాజు యాదవ్**



**యాదాద్రి భువనగిరి /ఏప్రిల్ 09, (వార్త వేదిక సూర్య):** మోటకొండూరు మండలం పెద్దబావి (చాకంపల్లి) గ్రామానికి నూతనంగా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల సేవాదళ్ అధ్యక్షులు, ఆలేరు యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ వార్డు సభ్యులు జల్తార్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ... ఆలేరు నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పెద్దబావి (చాకంపల్లి) రైతుల కష్టాలను గుర్తించి వెంటనే స్పందించి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా రైతుల ఇబ్బందులను తొలగించినందుకు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి, ఉచిత కరెంట్, కొత్త రేషన్ కార్డులు, కొనుగోలు కేంద్రాలు ఇలా అనేక సంక్షేమ పథకాలతోనే గ్రామాలలో అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. మా గ్రామంలో ఐకేపీ కేంద్రం లేక రైతులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే అధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవతో కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయించారని అన్నారు. ఈ విషయంలో కనీస సంబంధం లేని సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు తామే కొనుగోలు కేంద్రం సాధించామంటూ క్రెడిట్ కోసం పాకులాడటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని, స్థానికంగా ఉన్న గ్రామస్తులకు కూడా తెలుసు అని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్నాయని, రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో పెద్దబావి చాకంపల్లి ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాకిటి మల్లారెడ్డి, పెద్దపైన సిద్దులు యాదవ్, వాకిటి సత్తిరెడ్డి, వాకిటి చంద్రారెడ్డి, జల్తారి శ్రీను, వాకిటి రామ్, వాకిటి తిరుమలరెడ్డి, రమేష్, వాకిడి యాదిరెడ్డి, ప్రశాంత్ యాదవ్, గ్రామ నాయకులు, రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా నూతన ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

**- పాల్గొన్న తుర్కపల్లి మండల విలేకరులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు**



**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 09, (వార్త వేదిక సూర్య):** కాప్రా నూతన ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తుర్కపల్లి మండలానికి చెందిన విలేకరులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఆదిమూలం శ్రీనివాస్ ని తుర్కపల్లి మండలం నుండి ఘనంగా సత్కరించారు. తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ఆదిమూలం శ్రీనివాస్ ప్రస్తుతం సాక్షి రిపోర్టర్‌గా విధులు నిర్వహిస్తూ, కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుర్కపల్లి మండలం నుండి పెద్ద ఎత్తున మీడియా ప్రతినిధులు, పలువురు నాయకులు, ఆత్మీయులు హాజరై, ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఆదిమూలం శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**